వైఎస్ఆర్
కడప-అన్నమయ్య వార్త
తెలుగు జాతీయ దినపత్రిక
ఆదివారం 15 ఫిబ్రవరి 2026

భక్తజనంతో కిక్కిరిసిన పొలతల క్షేత్రం

పెండ్లిమర్రి, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త:

మహాశివరాత్రి సందర్భంగా శనివారం మండలంలోని పొలతల క్షేత్రానికి జిల్లా నుంచే కాక ఇతర జిల్లాల నుంచి భక్తులు పోటెత్తారు. మల్లేశ్వరస్వామిని, అక్కదేవతలు, కాశినాయన, పుట్టాంజనేయ, బండెన్న స్వామి వార్లను భక్తులు దర్శించుకొని తమ మొక్కులు చెల్లించుకున్నారు. ఇప్పటికే పొలతల క్షేత్రానికి అధిక సంఖ్యలో భక్తులు తరలిరావడంతో కిక్కిరిసింది. ఎలాంటి ఘటనలు చోటు చేసుకోకుండా ఆలయ ఈవో కృష్ణానాయక్, ఛైర్మన్ రాజారెడ్డిలు ఏర్పాట్లు పూర్తి చేయడం జరిగింది. ట్రాఫిక్ అంతరాయం కలగకుండా సీఐ ఆదేశాల మేరకు మహాశివరాత్రికి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా భారీ బందోబస్తు ఏర్పాటు చేసినట్లు సీఐ చల్లనిదొర, ఎస్సైలు తులసీ నాగప్రసాద్‌లు పేర్కొన్నారు. అన్ని కూడళ్ల వద్ద, పార్కింగ్ ప్రదేశాల వద్ద ఏర్పాట్లు చేయడం జరిగిందన్నారు. కాశినాయన ఆశ్రమంలో భక్తులకు భారీగా అన్నదాన కార్యక్రమం నిర్వహించినట్లు కాశినాయన ఆలయ నిర్వాహకులు తెలిపారు.

రాష్ట్ర స్థాయి టాలెంట్ టెస్టులో వశిష్ఠ చైతన్య పాఠశాలలు..

సుండుపల్లి, ఫిబ్రవరి 14,ప్రభాతవార్త :

విజయవాడలో విశ్వం ఎడుటెక్ ల్యాబ్స్ ఆధ్వర్యంలో నిర్వహించిన రాష్ట్రస్థాయి అబాకస్ వేదిక్ మాథ్స్ టాలెంట్ టెస్ట్‌లో వశిష్ఠ చైతన్య పాఠశాల విద్యార్థులు సిద్ధార్థ గౌడ్,నిహారిక, నాగ సహస్ర, ఐమాన్,హరికృష్ణ, నాగ ప్రతాప్, భవ్య శ్రీ, విహాన్ రాజ్ విజయ్ కుమార్ రాజు, అప్సియా,లహరి, ప్రతిభ కనబరిచిన ర్యాంకులు పొందారు.ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ డాక్టర్ కొండూరు రెడ్డెయ్య రాజు విద్యార్థులను అభినందించి, భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమం లో ఉపాధ్యాయులు ఏం. నాగవేణి, అనూష మరియు సుధారాణి పాల్గొన్నారు.

కడప సాగునీటి ప్రాజెక్టులకు అరకొర నిధులు

- రూ.2310 కోట్లు అడిగితే కేవలం 926 కోట్లు మంజూరు
- గాలేరు నగరికి 667.37 కోట్లు
- పులివెందుల బ్రాంచ్ కెనాల్ కు 130 కోట్లు
- లోయర్ సగిలేరుకు 10 కోట్లు
- 30 కోట్లతో జిఎన్ఎస్ఎస్ పునరావాసం ఎలా?
- అన్నమయ్య ప్రాజెక్టు ఊసే లేదు?
- హార్టికల్చర్ హబ్ మాత్రమే కడపకు ఊరట

గాలేరు నగరి మొదటి దశ నిలిచిపోయిన పనులకు 667 కోట్లు సరిపోయేనా?

పులివెందుల బ్రాంచ్ కెనాల్ పెండింగ్ పనులకు 130 కోట్లు

మైలవరం ప్రాజెక్టుకు 3.77 కోట్లు

అన్నమయ్య ప్రాజెక్టుకు మొండి చెయ్యి? 10 లక్షలు విదిల్చారు

రాజంపేట, ఫిబ్రవరి 14 ప్రభాతవార్త

కడప గడపలో సాగునీటి ప్రాజెక్టులకు కూటమి ప్రభుత్వం అరకొర నిధులు కేటాయించింది. ముఖ్యమంత్రి ప్రకటించిన ప్రాజెక్టులు కూడా కేటాయించిన విధులతో పూర్తి చేయడం సాధ్యం కాదు. ప్రాధాన్యత ప్రాజెక్టులకు కూడా ఆశించిన స్థాయిలో కేటాయింపులు జరగలేదు. గత ఏడాది బడ్జెట్ తో పోలిస్తే ఈ ఏడాది బడ్జెట్ కేటాయింపులు తక్కువేనని చెప్పవచ్చు. జిల్లా జలవనరుల శాఖ అధికారులు ప్రాజెక్టులు పనులు చేపట్టేందుకు ఈ ఆర్థిక సంవత్సరంలో 2834 కోట్లు అవసరమని ప్రతిపాదనలు పంపితే కేవలం 926 కోట్లు మాత్రమే మేజర్, మీడియం ఇరిగేషన్ ప్రాజెక్టులకు బడ్జెట్లో కేటాయింపులు జరిగాయి. అన్నమయ్య పునర్నిర్మాణం ఊసే లేదు. కాదంటే 30 వేల కోట్లతో రాయలసీమను హార్టికల్చర్ హబ్ గా తీర్చి దిద్దుతామని తీద్దామని బడ్జెట్లో ప్రకటన కడప జిల్లాకు ఉరట అని చెప్పవచ్చు. జిల్లాలో వివిధ సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణానికి ఈ బడ్జెట్లో 2894 కోట్లు నిధులు కేటాయించాలని అధికారులు ప్రతిపాదనలు పంపారు. ముఖ్యంగా గాలేరు నగిరి ఆర్ అండ్ ఆర్ పనులకు నిధులు ఎక్కువ అవసరమని కడప జిల్లా కలెక్టర్ కూడా ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లారు. జిల్లా అధికారులు కూడా ప్రతిపాదనలు పంపారు. 532 కోట్లు కేటాయించాలని ప్రతిపాదనలు పంపారు. అయితే కేటాయింపులు చూసి అధికారులే షాక్ తింటున్నారు. ఎందుకంటే ప్రస్తుత బడ్జెట్లో కేవలం 30 కోట్ల రూపాయల నిధులు మాత్రమే కేటాయించారు. గాలేరు నగరి ప్రాజెక్టు పనులకు 2,310 కోట్లు అవసరమని ప్రతిపాదనలు పంపగా 667.37 కోట్లు మంజూరయ్యాయి. పులివెందుల బ్రాంచ్ కెనాల్ పనులకు 130.68 కోట్లు మంజూరు చేశారు. బద్వేలు నియోజకవర్గం లోని లోయర్ సగరు ప్రాజెక్టుకు 10 కోట్లు కేటాయించారు. జమ్మలమడుగు నియోజకవర్గం లోని మైలవరం ప్రాజెక్టుకు 3.77 కోట్లు మంజూరు చేశారు. వెలిగల్లు ప్రాజెక్టుకు 60 లక్షలు కేటాయించారు. అన్నమయ్య ప్రాజెక్టుకు 100 కోట్లు కేటాయించాలని అధికారులు ప్రతిపాదనలు పంపితే కేవలం 10 లక్షలు మాత్రం కేటాయించారు. ఇదిలా ఉండగా ఉద్యానవన పంటలకు రాష్ట్రంలోనే ప్రసిద్ధి చెందిన రాయలసీమ ప్రాంతానికి 30 వేల కోటతో హార్టికల్చర్ హబ్ గా గ్లోబల్ స్థాయిలో అభివృద్ధి చేయాలని ప్రభుత్వం కార్యచరణ ప్రణాళిక సిద్ధం చేసింది. అందులో ఉమ్మడి కడప ,చిత్తూరు జిల్లాలు కూడా ఉండడం ఊరట ఇచ్చే విషయం. ఎందుకంటే అటు కడప జిల్లాలోని ఇటు అన్నమయ్య జిల్లాలోనూ ప్రతి సంవత్సరం కనీసం లక్ష ఎకరాల్లో పైబడి ఉద్యానవనం పంటలు సాగవుతాయి. ప్రధానంగా పులివెందుల, రాజంపేట, రైల్వే కోడూరు నియోజకవర్గాల నుంచి దేశంలోనే కాకుండా ఇతర దేశాలకు కూడా అరటి,చీనీ, బొప్పాయి, మామిడి పంటలు ఎక్స్పోర్ట్ అవుతాయి. అందుకే పులివెందులలో ప్యాకింగ్ హౌస్ కూడా ఏర్పాటు చేశారు. ఇంకా ప్రారంభానికి నోచుకోకపోయినా త్వరలోనే ఇది కూడా గాడిలో పడే అవకాశాలు లేకపోలేదు. హార్టికల్చర్ హబ్ గా ప్రకటించిన నేపథ్యంలో పరిశ్రమలు కూడా రెండు జిల్లాల్లో వచ్చే అవకాశాలు లేకపోలేదు. ఇది ఉద్యానవన పంటల సాగు చేసే రైతులకు ఎంతో సంతోషకరమైన వార్త. అయితే కార్యచరణ త్వరగా ప్రకటించి అమలు చేస్తే రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధర లభించే అవకాశాలు కూడా ఉంటాయి.

రాష్ట్ర బడ్జెట్‌పై మంత్రి హర్షం

అసెంబ్లీలో ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ వరుసగా మూడోసారి ప్రవేశపెట్టిన 2026-27 రాష్ట్ర బడ్జెట్‌పై రాష్ట్ర రవాణా, యువజన, క్రీడాశాఖల మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి హర్షం వ్యక్తం చేస్తూ క్యాంపు కార్యాలయం నుండి ప్రకటన విడుదల చేశారు. రూ.3,32,205 కోట్లతో ప్రవేశపెట్టిన ఈ బడ్జెట్‌లో పేదలు, మహిళలు, యువత, విద్యార్థులు, కార్మిక వర్గాల సంక్షేమానికి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇచ్చిందని మంత్రి పేర్కొన్నారు. ఎన్టీఆర్ భరోసా, తల్లికి వందనం, స్త్రీశక్తి, దీపం 2.0 వంటి పథకాలకు భారీ కేటాయింపులు ప్రభుత్వ చిత్తశుద్ధికి నిదర్శనమన్నారు.రవాణా, రహదారులు మరియు భవనాలకు రూ.9,856 కోట్లు, యువజన-క్రీడల రంగానికి రూ.439 కోట్లు కేటాయించడం ద్వారా మౌలిక వసతుల అభివృద్ధితో పాటు యువత భవిష్యత్తుకు ప్రభుత్వం భరోసా ఇస్తోందని మంత్రి తెలిపారు. సంక్షేమంతో పాటు అభివృద్ధిని సమన్వయపరిచిన ఈ బడ్జెట్ రాష్ట్రాన్ని ప్రగతి పథంలో ముందుకు నడిపించనుందని, సీఎం చంద్రబాబు నాయుడు నాయకత్వంలో ఆంధ్రప్రదేశ్ మరింత బలోపేతం అవుతుందన్న నమ్మకాన్ని మంత్రి రాంప్రసాద్ రెడ్డి వ్యక్తం చేశారు. రాయచోటిలోని టిడిపి కార్యకర్తలు కూడా 2026-27 బడ్జెట్ ప్రవేశపెట్టడాన్ని హర్షం వ్యక్తం చేశారు.

విధ్వంసం నుంచి వికాసం దిశగా రాష్ట్ర బడ్జెట్

గతంలో వైసిపి ప్రభుత్వం చేసిన విధ్వంసం నుంచి వికాసం దిశగా రాష్ట్రముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నేతృత్వంలో ఏపీ ప్రభుత్వం రాష్ట్ర బడ్జెట్ ను ఆర్థిక మంత్రివర్యులు పయ్యావుల కేశవ్ శనివారం అసెంబ్లీలో ప్రవేశపెట్టారని రాష్ట్ర పాల ఏకిరి బిసి కార్పొరేషన్ చైర్మన్ నాగేశ్వర్ నాయుడు ఒక ప్రకటన లో పేర్కొన్నారు. అన్ని వర్గాలకు ప్రాధాన్యతనిస్తూ, అభివృద్ధి సంక్షేమ పరుగులు పెట్టేలా బడ్జెట్లో కేటాయింపులు జరిగాయన్నారు. ముఖ్యంగా బీసీలకు గాను 47 వేల కోట్లు ప్రకటించడం జరిగిందన్నారు రాయలసీమ ప్రాంతం హార్టికల్చర్ హబ్‌గా మార్చేందుకు ప్రత్యేకంగా నిధులు కేటాయించారనీ తెలిపారు. పోలవరం నల్లమల ప్రాజెక్ట్ అనుసంధానం ద్వారా రాయలసీమలో ప్రతి ఎకరాకు నీరు అందించాలనే ప్రతిపాదన మంచి పరిణామం అని చెప్పారు. సూక్ష్మ నీటిపారుదల శాఖకు (డ్రిప్ , స్ప్రింక్లర్) అధిక లక్ష్యాన్ని నిర్దేశించడం ద్వారా మన ప్రాంతంలో ఉద్యాన పంటలు సాగు విస్తృతంగా పెరిగే అవకాశం ఉందని తెలియజేశారు. కరువు సీమ గా ఉన్న రాయలసీమ ప్రాంతం మరో కోనసీమగా మారనున్నదని చెప్పారు. కేంద్ర ప్రభుత్వ సహాయ ,సహకారాల తోనే రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అద్భుతమైన బడ్జెట్ ను ప్రవేశ పెట్టడం జరిగిందని వివరించారు.

పరస్పర పొగడ్తలతోనే సరిపుచ్చుతోందని

చంద్రబాబు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం రాష్ట్ర బడ్జెట్ ప్రవేశపెట్టినప్పుడల్లా పరస్పర పొగడ్తలతోనే సరిపుచ్చుతోందని 2026-27 ఆర్థిక సంవత్సరానికి గాను నేడు ప్రవేశపెట్టిన బడ్జెట్ బడాయి బడ్జెట్ గా చెప్పవచ్చునని ఇందులో సంక్షేమం అభివృద్ధికి సమతుల్యత లేదని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి గుజ్జుల ఈశ్వరయ్య అభిప్రాయపడ్డారు ఈ మేరకు ఈశ్వరయ్య మాట్లాడుతూ నిత్యం చంద్రబాబు మోదీ పవన్ కళ్యాణ్ లోకేష్ పొగడ్తలతోనే సరిపోతుందని బడ్జెట్ అంకెల గారడిగా మారిందన్నారు బట్ రెండు బడ్జెట్లో ప్రవేశపెట్టిన ఎన్నికల్లో సూపర్ సెక్స్ హామీల అమలకు ఇంకా కదలిక లేకపోయిందని మిగిలిన హామీల అంశాల ప్రస్తావనే లేదన్నారు నిరుద్యోగులను మహిళలను రైతులను ఉద్యోగులను ఈ బడ్జెట్ మోసగిచ్చిందన్నారు ప్రభుత్వ ఉద్యోగులను మీ ప్రభుత్వం నిరాశపరిచిందని 12వ పిఆర్సి పై కేటాయింపులు లేవని అయ్యార్ చేయలేదన్నారు సంక్షేమరంగానికి పెద్దపీట వేశామని చెబుతున్న ఈ కూటమి లెక్కలు గమనిస్తే ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చే నాటికి రాష్ట్రవ్యాప్తంగా 67 లక్షల పెన్షన్లు ఉండగా ప్రస్తుతం అవి 60 లక్షలకు విధించబడ్డాయని మిగిలిన ఏడు లక్షల కోత ఎందుకు జరిగిందని ప్రశ్నించారు ప్రభుత్వ రంగాలను అభివృద్ధి చేయడం చేతగాని ప్రభుత్వం పబ్లిక్ ప్రైవేట్ పార్ట్నర్షిప్ పేరుతో ప్రైవేట్ రంగాన్ని పట్టుకు వేలాడుతుందని విమర్శించారు విద్యారంగానికి పెద్దపీట వేస్తామంటూ గొప్పలు చెప్పిన చంద్రబాబు సర్కార్ మొత్తం బడ్జెట్లో విద్యకు 10.8 నుంచి 10.5 శాతానికి కేటాయింపులు తగ్గించిందని ఇప్పటికే 1400 పాఠశాలను మూసివేశారన్నారు

మద్యం మత్తులో హత్య

- తల్లిని దూషించాడని స్నేహితుడి ఘాతుకం

ప్రొద్దుటూరు క్రైం, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త:

వారిద్దరూ స్నేహితులు. రోజూ కలిసి మద్యం తాగుతారు. అయితే మద్యం సేవించే సమయంలో తల్లిని దూషించాడడనే కోపంతో వినయ్ తన స్నేహితుడినే కత్తితో పొడిచి చంపేశాడు. స్థానిక నెహ్రూరోడ్డులోని వేదవ్యాస డిగ్రీ కాలేజీ సమీపంలో సుబ్బు(30)అనే వ్యక్తిని అతని స్నేహితుడు వినయ్ కత్తితో పొడిచి హత్య చేశాడు. ఈ ఘటన శుక్రవారం రాత్రి చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల మేరకు వినయ్ ప్రొద్దుటూరు మున్సిపాలిటీలో చెత్త సేకరణ పని చేస్తుంటాడు. అతనికి సుబ్బు అనే స్నేహితుడు ఉన్నాడు. ఇద్దరూ ఎక్కడున్నా రాత్రి అయ్యే సరికి కలిసి మద్యం సేవిస్తారు. కాగా శుక్రవారం మధ్యాహ్నం ఇద్దరూ గాంధీరోడ్డులో గొడవ పడినట్లు స్థానికులు చెబుతున్నారు. అయినా రాత్రి మద్యం తాగేందుకు వినయ్ ఇంటికి సుబ్బు వచ్చాడు. కొంత సేపటి తరువాత ఇద్దరు ఎక్కడున్నా రాత్రి అయ్యే సరికి కలిసి మద్యం సేవిస్తారు. కాగా శుక్రవారం మధ్యాహ్నం ఇద్దరు గాంధీరోడ్డులో గొడవ పడినట్లు స్థానికులు చెబుతున్నారు. అయినా రాత్రిమద్యం తాగేందుకు వినయ్ ఇంటికి సుబ్బు వచ్చాడు. కొంత సేపటి తరువాత ఇద్దరు మద్యం మత్తులో వాగ్దాం చేసుకుంటుండగా వినయ్ భార్య గౌతమి పక్క వీధిలో ఉన్న వినయ్ అమ్మకు చెప్పేందుకు బయటికి వెళ్లింది. అత్తతో కలిసి ఆమె ఇంటికి రాగా అప్పటికే సుబ్బు రక్తపు మడుగులో పడి ఉన్నాడు. దీంతో వినయ్ అమ్మ వెంటనే పోలీసులకు సమాచారం అందించింది. దీంతో ఎస్సై సంజీవరెడ్డి, ఏఎస్సై సుబ్బన్న సిబ్బందితో కలిసి వెంటనే ఘటనా స్థలానికి చేరుకున్నారు. అక్కడే ఉన్న వినయ్‌ని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఏఎస్సీ విభూకృష్ణ ఘటనా స్థలానికి చేరుకొని మృతదేహాన్ని పరిశీలించారు. మద్యం తాగే సమయంలో సుబ్బు పరుష పదజాలంతో వినయ్ తల్లిని దూషించినట్లు పోలీసులు చెబుతున్నారు. ఈ కారణంతోనే సుబ్బును అతను కత్తితో పొడిచి హత్య చేసినట్లు తెలిపారు. మృతుడు సుబ్బు బేల్దారి పని చేస్తుంటాడని స్థానికులు తెలిపారు. అయితే అతని కుటుంబ పూర్తి వివరాలుతెలియాల్సి ఉంది. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై సంజీవరెడ్డి తెలిపారు.

ఆన్‌లైన్ ఘరానా మోసగాడు అరెస్ట్

- రూ.4.50లక్షలు విలువైన 30 గ్రాములు బంగారు వస్తువులు స్వాధీనం

కడప క్రైం, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త:

ఆన్‌లైన్‌లో పోలో, వాల్ల అనేగే యాప్‌లలో ఉన్న సభ్యులను పోలీసునంటూ మోసగించి డబ్బు మరియు బంగారు వసూలు చేస్తున్న ఘరానా మోసగాడిని శనివారం కడప చిన్నచౌకు పోలీసులు అరెస్టు చేశారు. వివరాల్లోకి వెళ్తే జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు కడప సబ్ డివిజనల్ పోలీసు అధికారి ఎ.వెంకటేశ్వర్లు పర్యవేక్షణలో కడప నగరం, ఎంఎస్ కొట్టాలు గ్రామానికి చెందిన వ్యక్తిని పోలో యాప్ నందు అనవసర మెసేజ్‌లు చేస్తున్నావు, నేను తిరుపతి అలిపిరి పోలీసు స్టేషన్ కానిస్టేబుల్‌గా పని చేస్తున్నానని నమ్మించి ముద్దాయి ప్రసన్నకుమార్‌రెడ్డి అలియాస్ ప్రసన్న ఏఐ టెక్నాలజీ ద్వారా ఫిర్యాది మీద కేసులు ఉన్నాయని కేసులు లేకుండా చేస్తానన్ని సోషల్ మీడియా ద్వారా బెదిరించి రూ.695500 నగదు, 30 గ్రాములు బంగారు వస్తువులు కాజేశాడు. ముద్దాయి అనంతపురం జిల్లా నార్పల మండలం కూరగానిపల్లి గ్రామానికి చెందిన వ్యక్తిగా గుర్తించారు. ఇతనిపై కడప చిన్నచౌకు, అనంతపురం, నార్పల పీఎస్‌లలో సుమారు 5 కేసులు ఉన్నాయి. అలాగే ముద్దాయి బాధితుల నుంచి ఉద్యోగాలు ఇప్పిస్తానని మోసగించేవాడన్నారు. ముద్దాయిని శనివారం కడప చిన్నచౌకు పీఎస్ పరిధిలోని పాత బైపాస్ సర్కిల్ వద్ద అరెస్టు చేసి అతని వద్ద నుంచి రూ.4.50లక్షలు విలువ చేసే 30 గ్రాములు బంగారు వస్తువులు సీజ్ చేయడం జరిగిందని చిన్నచౌకు ఇన్‌స్పెక్టర్ జి.ఓబులేసు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సబ్ ఇన్‌స్పెక్టర్ రాజరాజేశ్వర్‌రెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

హర హర మహాదేవ... శంభో శంకర...

శివరాత్రికి శివ క్షేత్రాలు ముస్తాబు... భక్తుల కోసం ప్రత్యేక బస్సులు

రాజంపేట, ఫిబ్రవరి 14 ప్రభాతవార్త

నేటి శివరాత్రికి జిల్లాలోని ప్రముఖ శివ క్షేత్రాలు ముస్తాబయ్యాయి. ఇప్పటికే వేలాదిమంది భక్తులు ఆయా క్షేత్రాలకు తరలి వెళ్లారు. ఆర్టీసీ ప్రత్యేక బస్సులు ఏర్పాటు చేసింది. త్రినేత్రుడు కొలువైన కొండలు, కోనల్లో పంచాక్షరి మంత్రంతో మార్మోగుతున్నాయి.కడప జిల్లాలో ప్రసిద్ధి చెందిన రాజంపేట మండలంలోని హత్యరాల కామాక్షిహితేశ్వర స్వామి దేవాలయం,పెండ్లిమర్రి మండలంలోని పొలతల శ్రీ మల్లీశ్వర స్వామి దేవస్థానం, సిద్దవటం మండలం శ్రీ నిత్యపూజ స్వామి కోన, బ్రహ్మంగారిమఠం మండలంలోని కందిమల్లయ్య పల్లిలోని శ్రీ మద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి దేవాలయం, శ్రీ ఈశ్వరి దేవి మఠం, ప్రొద్దుటూరు మండలంలోని శ్రీ అగస్తేశ్వర స్వామి దేవాలయం,గోపవరం మండలంలోని ఓబులం గ్రామపరిధిలో శ్రీ మల్లెం కొండేశ్వరస్వామి దేవాలయం, చాపాడు మండలం అల్లాడు పల్లిలోని శ్రీ వీరభద్ర స్వామి దేవాలయం, బద్వేలు మండలం లంకమల్ల గ్రామంలోని శ్రీ లంకమల్లేశ్వర పుణ్యక్షేతం, శ్రీ గుండాల ఈశ్వర స్వామి దేవాలయం,మైలవరం మండలంలోని అగస్తికోన లోని శ్రీ అగస్త్యేశ్వర స్వామి దేవాలయం, జమ్మలమడుగు మండలంలోని కన్యతీర్థం నందు గల శ్రీ ఈశ్వర స్వామి దేవాలయం, వేముల మండలం నల్లచెరువుపల్లె లోని భైరవేశ్వరస్వామి ఆలయం,పులివెందుల మండలం మిట్టమల్లేశ్వర స్వామి దేవాలయం,వల్లూరు మండలం పుష్పగిరి లక్ష్మీ చెన్నకేశవ స్వామి దేవాలయం,విఎన్ పల్లె మండలంలోని అనిమేల సంఘమేశ్వర స్వామి దేవస్థానం,ఖాజీపేట మండలంలోని పుల్లూరు గ్రామంలోని శ్రీ నాథగేశ్వర స్వామి ఆలయల్లో భక్తుల కోసం ఏర్పాట్లు చేశారు. అలాగే తిరుపతి జిల్లాలోని చిట్వేలి మండలం గుండాలకోన ,ఓబులారిపల్లి మండలంలోని వై గుండాల కోన తాత్కాలిక రోడ్లు కూడా ఏర్పాటు చేసింది. రాయచోటి వీరభద్ర ఆలయాలు ఆలయ కమిటీలు ప్రత్యేక ఏర్పాట్లు చేసింది. రంగురంగుల విద్యుత్ దీపాలంకరణలతో శివ క్షేత్రాలు ముస్తాబయ్యాయి.

ఏపీ బడ్జెట్ అంకెల గారడీ..

పులివెందుల, ఫిబ్రవరి 14, ప్రభాత వార్త :

ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్‌పై ఎంపీ వైయస్ అవినాష్ తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. శనివారం వార్త ప్రతినిధి చరవాణి ద్వారా ఏపీ బడ్జెట్ గురించి ఎంపీనీ సంప్రదించగా బడ్జెట్‌పైన మాట్లాడుతూ బడ్జెట్ మొత్తం అంకెల గారడీగా ఉందని, రాష్ట్రాన్ని అప్పుల కుప్పలా మార్చే విధానమే ప్రభుత్వ ధోరణిగా మారిందని ఆరోపించారు. అసెంబ్లీ ప్రాంగణంలో మాట్లాడిన వారు, ప్రజలను నమ్మించి మోసం చేసిన బడ్జెట్ ఇదేనని దుయ్యబట్టారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలకు సరైన నిధులు కేటాయించలేదని ఎంపీ ఆగ్రహం వ్యక్తం చేశారు. 'ఆడబిడ్డ నిధి' పేరుతో నెలకు రూ.1500 ఇస్తామని చెప్పి బడ్జెట్లో ఒక్క రూపాయి కూడా కేటాయించలేదన్నారు. నిరుద్యోగ భృతి, జాబ్ క్యాలెండర్, 50 ఏళ్లు దాటిన వారికి పింఛన్, రెండు సెంట్ల స్థలం వంటి హామీలకు ప్రస్తావన కూడా లేదని తెలిపారు. మహిళలకు సున్నా వడ్డీ రుణాలు ఇస్తామన్న మాట కూడా మూడు బడ్జెట్లలో కనిపించలేదని విమర్శించారు. ప్రభుత్వం 20 నెలల్లోనే రూ.3.10 లక్షల కోట్ల అప్పులు చేసిందని, వచ్చే ఏడాదికి మరో లక్ష కోట్ల అప్పుకు సిద్ధమవుతోందని ఎంపీ ఆరోపించారు. ఎన్నికల ముందు రాష్ట్ర అప్పులు రూ.10 లక్షల కోట్లకు పైబడి ఉన్నాయని ప్రచారం చేసిన ప్రభుత్వం, ఇప్పుడు బడ్జెట్లో రూ.9.47 లక్షల కోట్లుగా చూపించడం ఏమిటని ప్రశ్నించారు. 'నాడునేడు' పథకానికి గత రెండేళ్లలో కేటాయింపులు సున్నాగా ఉండగా, ఈసారి ప్రకటించిన నిధులపై కూడా అనుమానం వ్యక్తం చేశారు. ఆరోగ్యశ్రీ పథకాన్ని నిర్వీర్యం చేశారని, ప్రభుత్వం సంపద సృష్టి కంటే అప్పులు సృష్టించడంపైనే దృష్టి పెట్టిందని విమర్శించారు.

గల్లావాళ్ళ పల్లెలో చోరీ

లక్కిరెడ్డిపల్లి ఫిబ్రవరి 14 ప్రభాతవార్త

మండలంలోని దప్పేపల్లి పంచాయతీలోని గల్లవాండ్ల పల్లెలో గల్ల వీరాంజనేయులు అనే ఇంట్లో శుక్రవారం రాత్రి దొంగలు చొరబడి నాలుగు తులాలు బంగారు అపరిచిపోయినట్లు ఎస్సై గోల్కొండ శోభ తెలిపారు ఈ సందర్భంగా బాధితులు పొలం పనులకి వెళ్ళగా పనులు ముగించుకొని సాయంత్రం ఇంటికి వచ్చేసరికి ఇంటి తాళాలు పగలగొట్టి బీరవతాలాలు పగలగొట్టి బంగారు అపహకరించకపోయారని వీరాంజనేయులు తెలిపారని ఆమె తెలిపారు ఈ మేరకు శనివారం డాగ్ స్క్వాడ్ క్యూ టీం చేరుకొని పరిశీలించామని ఆమె తెలిపారు ఈ మేరకు వీరాంజనేయులు ఇచ్చిన ఇచ్చిన ఫిర్యాదు వరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు

మద్యం విక్రయిస్తే కేసులు నమోదు చేస్తాం

లక్కిరెడ్డిపల్లి ఫిబ్రవరి 14 ప్రభాతవార్త

ఈనెల 18 19 తేదీలలో జరగబోవు గంగమ్మ జాతరలో మద్యం విక్రయిస్తే కేసుల నమోదు చేస్తామని అన్నమయ్య జిల్లా డిపి ఈవో మధుసూదన్ పేర్కొన్నారు శనివారం స్థానిక ఎక్సైజ్ కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జాతరలో మద్యం విక్రయించకుండా ప్రత్యేక బలగాలను ఏర్పాటు చేస్తున్నామని ఆయన తెలిపారు అంతేకాకుండా ఎక్సైజ్ శాఖ తరపున ఇద్దరు సిఐలు ఎస్సైలు పోలీస్ సిబ్బందిని ఏర్పాటు చేస్తున్నామని ఆయన తెలిపారు అంతేకాకుండా మద్యంతోపాటు ఎవరైనా నాటుసారా విక్రయించిన కఠిన చిన తప్ప ఉన్నారు ఏది ఏమైనా జాతర రెండు రోజులు మద్యం విక్రయించకుండా ప్రత్యేక చర్యలు చేపడుతున్న ఉన్నారు అన్నమయ్య జిల్లా వ్యాప్తంగా జరగబోవు జాతరలో మద్యానికి చోటు ఇవ్వకుండా కఠిన చర్యలు చేపడుతున్నామనఆ ఆయన తెలిపారు ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ ఎస్ఐ మహమ్మద్ అలీ హెడ్ కానిస్టేబుల్ గీత సిబ్బంది పాల్గొన్నారు.

విద్యార్థుల వీడ్కోలు సమావేశం

మైదుకూరు, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త:

శ్రీబాలశివ యోగేంద్ర మహారాజ్ డిగ్రీ కళాశాలలో కరస్పాండెంట్ బాలశివ, ప్రిన్సిపల్ సురేష్ బాబు ఆధ్వర్యంలో నిర్వహించిన ఇంటర్మీడియట్, ఒకేషనల్ కోర్స్ సీనియర్, డిగ్రీ విద్యార్థుల వీడ్కోలు సమావేశం ఘనంగా నిర్వహించడం జరిగింది. కార్యక్రమంలో పలువురు మాట్లాడుతూ సీనియర్ వీడ్కోలు సమావేశం ఎన్నో జ్ఞాపకాలను మరపురాని సన్నివేశాలను కళాశాలలో ఉపాధ్యాయుల మధ్య పెనవేసుకున్న విద్యార్థుల బంధాలు చదువులతో ముందుకెళుతూ సీనియర్ జూనియర్ అనే తారతమ్యం లేకుండా అందరం ఒకటే ఉన్న విధానంగా కలిసి ఉంటూ మంచి స్నేహాన్ని ఎంచుకొని జీవిత గమ్యం వైపు అడుగులు వేస్తున్న విద్యార్థులు ఎన్నో జ్ఞాపకాలను వీడ్కోలు సమావేశంలో రేపటి భవిష్యత్తు కోసం విద్యార్థుల యొక్క జీవిత ప్రయాణాన్ని ఎలా ముందుకు తీసుకుపోవాలో ఉపాధ్యాయులు విద్యార్థులకు దిశ నిర్దేశం చేయడం జరిగింది.గడచిన జ్ఞాపకాలను నెమరు వేసుకుంటూ చేసిన తప్పుల నుంచి పాటలు నేర్చుకుంటూ దూరమైన బంధాలను తిరిగి కలుపుకుంటూ ఆగిపోయిన కలలకు ఆశలు కల్పిస్తూ చేపట్టవలసిన పనులు నిర్దేశించుకుంటూ మన జీవితంలో వెలుగుల కోసం ప్రార్థిస్తూ లక్ష్యసాధన పోరాటాన్ని ప్రారంభిస్తూ ఉన్న చదువుల నుండి ఉన్నతమైన చదువుల వైపు అడిగేస్తున్న విద్యార్థులు ప్రతి సమస్యను పరిష్కరించుకుంటూ విజయపదముల వైపు అడుగులు వేయాలని తెలిపారు.మానసిక ఒత్తిడి నుండి బయటికి వచ్చి ఓర్పుకు మించినది మరొకటి లేదు విద్యార్థులు దేశభక్తితో మెలగాలని ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ భూమిరెడ్డి ర

11వ వార్డులో సీసీ రోడ్లు ఏర్పాటు చేయాలి

:డీసీసీ బ్యాంక్ చైర్మన్‌ను కలిసిన కాలనీవాసులు

బద్వేలు అర్బన్ ,ఫిబ్రవరి 14 ప్రభాతవార్త :

మున్సిపాలిటీ పరిధిలో 11వ వార్డు మార్తోమానగర్‌లో సీసీ రోడ్లు లేక ఆ రహదారిలో వాహనాలు, వృద్ధులు చిన్నారులు వెళ్లాలంటే అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని సీసీ రోడ్డు ఏర్పాటు చేయాలని శనివారం సాయంత్రం మార్తోమానగర్ వాసులు డీసీసీ బ్యాంక్ చైర్మన్ సూర్యనారాయణరెడ్డికి వినతిపత్రం అందించారు. కాలనీవాసులు శ్రీనివాసులు, రాజ, రాము, ఓబయ్య, సురేష్, వెంకటేష్, సాయిబాబు, శ్రీనుతోపాటు పలువురు కాలనీవాసులు మాట్లాడుతూ 11వ వార్డులో అనేక మంది కుటుంబాల వారు నివాసం ఉంటున్నారని ముఖ్యంగా వర్షాలు పడినపుడు రోడ్లపై నీరు స్తంబించి అందరూ ఇబ్బందులు పడుతున్నారన్నారు. గత ప్రభుత్వంలో నాయకులు రోడ్లు వేయిస్తామని, అధికారంలోకి వచ్చిన అనంతరం చెప్పిన మాటకు కట్టుబడిలేరన్నారు. కూటమి ప్రభుత్వంలో రాష్ట్రవ్యాప్తంగా జరుగుతుందని తమ కాలనీలో కూడా సీసీ రోడ్లు , డ్రైనేజీ రోడ్లు ఏర్పాటు చేయాలని సూర్యనారాయణరెడ్డికి విజ్ఞప్తి చేశారు. స్పందించిన సూర్య నారాయణరెడ్డి మాట్లాడుతూ 11వ వార్డులో రోడ్డు వేయిస్తామని హామి ఇచ్చారు. ఈ కార్యక్రమంలో శ్రీకాంత్ రెడ్డి కాలనీవాసులు పాల్గొన్నారు.

కోలాటాలు తెలుగు ప్రజల జీవనాడి

సిద్ధవటం ఫిబ్రవరి 14(ప్రభాతవార్త)

పురాతనమైన, కోలాటాలు తెలుగు సంప్రదాయాలకు చిహ్నాంగా పేరుగాంచాయని రాజంపేట పార్లమెంట్ సమన్వయకర్త అతికారి కృష్ణ తెలిపారు మండల కేంద్రమైన సిద్ధవటం ఎగువపేట నందు శ్రీరామ కోలాట బృందం ఏర్పాటుచేసిన కోలాటాల పురాతనమైన గజ్జ పూజ కార్యక్రమంలో పార్లమెంట్ సమన్వయకర్త అతికారి కృష్ణ పాల్గొన్నారు ఆయనకు శాలువా బొకే సత్ మాలలు వేసి సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కోలాటాలు కూచిపూడి నృత్యాలు తెలుగు సంప్రదాయాలకు చిహ్నాంగా ఉన్నాయని విద్యార్థులు చదువుతోపాటు అన్ని రంగాల్లో ముందుండాలని తెలిపారు కార్య నిర్వాహకులు అక్కిశెట్టి మనీ మాట్లాడుతూ మా ఆహ్వానం మేరకు ప్రత్యేక గజ్జ పూజ కోలాటాల్లో పాల్గొన్న జనసేన రాజంపేట పార్లమెంట్ సమన్వయకర్త అతికారి కృష్ణకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ చైర్ పర్సన్ ప్రతినిధి దేరంగుల శ్రీకాంత్, జనసేన మండల ముస్లిం మైనారిటీ నాయకులు మహమ్మద్ గౌస్,మహబూబ్ బాషా విజయ్, పి గంగయ్య, జనసేన పార్టీ కార్యకర్తలు ప్రజాప్రతినిధులు గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

దామోదరం సంజీవయ్య జయంతి వేడుకలు

సిద్ధవటం ఫిబ్రవరి 14(ప్రభాతవార్త)

పోలీస్ బెటాలియన్, భాకరాపేట నందు కమాండెంట్ శ్రీ కె ఆనంద రెడ్డి ఆదేశాల మేరకు 11వ పోలీస్ బెటాలియన్ లో మాజీ ముఖ్యమంత్రి దామోదరం సంజీవయ్య జయంతి సందర్భంగా ఘనంగా నివాళులు అర్పించబడినవి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా అసిస్టెంట్ కమాండెంట్ పి.ఎన్.డి. ప్రసాద్ పుష్పాంజలి ఘటించి ఆయనకు శ్రద్ధాంజలి తెలిపారు. దామోదరం సంజీవయ్య ప్రజాసేవలో అంకితభావంతో పనిచేసిన మహనీయ నాయకుడు. సామాజిక న్యాయం, సమానత్వం మరియు ప్రజాహిత పరిపాలనకు ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమైనవి. ఆయన ఆదర్శప్రాయమైన జీవితం, ఉన్నత విలువలు మరియు సేవా స్ఫూర్తి అందరికీ స్ఫూర్తిదాయకం. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కమాండెంట్ పి.ఎన్.డి. ప్రసాద్ , ఆర్ఐలు ఆర్ఎస్ఐలు, ఏఆర్ఎస్ఐలు, ఎస్సీటిపిసిఎస్ పాల్గొన్నారు

కలిసికట్టుగా పనిచేసి విజయాలు సాధిద్దాం

సోమల ఫిబ్రవరి 14(ప్రభాతవార్త)

జనసేన పార్టీ కార్యకర్తలు సమిష్టిగా కృషిచేసి విజయాలను సాధించాలని ఆ పార్టీ రాష్ట్ర నాయకులు మైఫోర్స్ మహేష్ అన్నారు. సోమల మండలం కందూరు జనసేన నాయకులు శనివారం ఆయన కలిసి పార్టీ పరిస్థితి గూర్చి చర్చించారు. ఈ సందర్భంగా మహేష్ మాట్లాడుతూ పార్టీ అధినేత ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు అందరం కలసికట్టుగా పనిచేసే పార్టీ ప్రతిష్టను పెంచుతామని తెలిపారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు బండారు రఘు, హరి నారాయణ, చంద్రయ్య, ప్రభు, ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు

గంగమ్మ జాతరకు పోలీసు బందోబస్తు

లక్కిరెడ్డిపల్లి ఫిబ్రవరి 14 ప్రభాతవార్త

ఈనెల 17 18 19 తేదీలలో జరగబోవు గంగమ్మ జాతరకు 500 మంది పైగా పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేస్తున్నట్లు సీఐ కృష్ణంరాజు నాయక్ పేర్కొన్నారు శనివారం స్థానిక సర్కిల్ కార్యాలయం ఆఫీసులో విలేకరుల సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జాతరలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఎస్పీ ధీరజ్ కునుబిల్లి ఆదేశాల మేరకు గట్టి పోలీసు బందోబస్తు ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన తెలిపారు అంతేకాకుండా చాందిని బండ్లకు రవీంద్ర నగర్ నుంచి గంగమ్మ జాతరలోకి చేరుకోవాలని ఆర్టీసీ బస్సులు కూడా అదే రూట్లో చేరుకోవాలన్నారు లక్కిరెడ్డిపల్లి నుంచి 18వ తేదీ ఉదయం 10 నుంచి రాత్రి 10 గంటల వరకు ఆర్టీసీ బస్సులకు అనుమతి ఉంటుందని అనంతరం చాందిని బండ్లు వస్తాయని ఆర్టీసీ బస్సులను నిలిపివేసి మరి చెట్టు ద్వారా జాతరలోకి పంపిస్తామన్నారు జాతరలో ఎలాంటి మద్యం జూదం విక్రయించిన వెంటనే పోలీసులు కేసు నమోదు చేస్తామన్నారు జాతర ప్రాంగణం అంతా20 సీసీ కెమెరాలు 2 డోన్ కెమెరాలు ఏర్పాటు చేస్తున్నామన్నారు ట్రాఫిక్కు అంతరాయం కలగకుండా అన్ని ఏర్పాట్లు పార్కింగ్లు ఏర్పాటు చేశామన్నారు ఈ కార్యక్రమంలో ఎస్సై గోల్కొండ శోభ పాల్గొన్నారు.

మల్లయ్య కొండలో వోల్టేజ్ సమస్యకు పరిష్కారం

తంబళ్లపల్లె ఫిబ్రవరి 14 ప్రభాతవార్త ః

తంబళ్లపల్లెకు సమీపంలోని మల్లయ్య కొండలో వోల్టేజ్ సమస్య పరిష్కారానికి కొండ కింద 25 కేవి ట్రాన్స్ఫార్మర్ ఏర్పాటు చేసినట్లు విద్యుత్ శాఖ(ఎస్పిడిసిఎల్) డి ఈ గంగాధరం తెలిపారు. శనివారం 25 కె.వి ట్రాన్స్ఫార్మర్ను ఎస్ ఈ సోమశేఖర్ లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తంబళ్లపల్లె మండలంలో వోల్టేజ్ సమస్యల పరిష్కారానికి డి.ఈ గంగాధరంతో పాటు విద్యుత్ అధికారులు,సిబ్బంది చూపిన చొరవ అభినందనీయమని ప్రశంసించారు. మహాశివరాత్రి సందర్భంగా విద్యుత్ సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని నిరంతర విద్యుత్తు ఏర్పాట్ల పై అందుబాటులో ఉండాలన్నారు. అనంతరం మల్లయ్య కొండ మహా శివుని దర్శించుకుని స్వామివారి ప్రత్యేక పూజలు నిర్వహించారు విద్యుత్ సమస్యలపై అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించారు. ఆయన వెంట ఏడి గోవిందరెడ్డి, ఏఈలు చంద్రమోళి, సురేంద్ర, శేషు, లైన్ ఇన్స్పెక్టర్ భాస్కర్, లైన్మెన్ శంకర, నాగేంద్ర, ఇంతియాజ్, నాగేంద్రబాబు, ఆయాజ్, కాలేశా, శేషు, నవాజ్, రమేష్, సురేష్, రాజశేఖర్, ప్రవీణ్ లు పాల్గొన్నారు.

భూ కబ్జాకు అధికారులు అడ్డుకట్ట వేయాలి

:ఆక్రమిత స్థలాలు అర్హులకు దక్కేలా చూస్తాం :బాధితులను పరామర్శించిన ఎమ్మెల్సీ, ఎమ్మెల్యే

బద్వేలు అర్బన్ ,ఫిబ్రవరి 14 ప్రభాతవార్త :

బద్వేలు మండలం గుంతపల్లె గ్రామ పొలంలో సర్వేనెంబరు 958/2లు పేదల స్థలాలను కొంతమంది అధికార పార్టీ నాయకులు ఆక్రమించడం బాధాకరమని ఎమ్మెల్సీ డిసి.గోవిందరెడ్డి, ఎమ్మెల్యే డాక్టర్ సుధలు పేర్కొన్నారు. శనివారం సాయంత్రం వారు తొలగించిన బేసుమట్టాలను స్వయంగా వెళ్లి పరిశీలించడం జరిగింది. అనంతరం అక్కడి స్థలాల బాధితులను పరామర్శించి స్థలాలకు సంబంధించి వివరాలు తెలుసుకున్నారు. ఈ మేరకు వారు మాట్లాడుతూ పేదల పక్షాన నిలబడాల్సిన ప్రభుత్వం పేదల కడుపుకొట్టడం సరికాదని, అంతేగాక ఒక నోటీసు కూడా ఇవ్వకుండా బాధితుల స్థలాలను ఎలా చదును చేస్తారని వారు ప్రశ్నించారు. ఇక్కడ మరో విషయం ఏమిటంటే రెవెన్యూ, పోలీసు సిబ్బంది సైతం అధికార పార్టీకి తలొగ్గి నడుచుకుంటున్నారని, కాలం ఎప్పుడూ ఒకేలా ఉండదని ప్రజలు అన్ని విషయాలను గమనిస్తున్నారన్నారు. కొంతమంది టీడీపీ నాయకులు ఖాళీ స్థలం కనిపిస్తే కబ్జా చేస్తూ అధికారులను సైతం తప్పుదోవ పట్టిస్తున్నారని, సంవత్సరాల తరబడి పేదల అనుభవంలో ఉన్న స్థలాలలు ఒక్కసారిటి టీడీపీ నేతలు ఆక్రమించుకోవడం ఎంతవరకు న్యాయమని వారు ప్రశ్నించారు. కుటుంబ నియంత్రణ ఆపరేషన్ చేయించుకున్న వారికి 2001లో రెవెన్యూ అధికారులు పట్టాలు మంజూరు చేశారని, ఇదే సర్వేనెంబరులో ఇంటి పట్టాలు మంజూరు చేశారని అయితే వాటికి హద్దులు కేటాయించకపోవడంతో అవి ఆక్రమణకు గురైనట్లు పలువురు లబ్దిదారులు తమకు తెలియజేశారన్నారు. కొంతమంది టీడీపీ నాయకులు అధికారం తమ చేతిలో ఉందని ఇలా పేదల స్థలాలను కబ్జా చేయడం సరికాదని, అధికారం చేతిలో ఉంది కదా అని ఇష్టమొచ్చినట్లు వ్యవహరించడం సరికాదన్నారు. బాధితులకు న్యాయం జరిగేవరకు ఈ పోరాటం ఆగదని సంబంధిత సమస్యను కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి బాధితులకు న్యాయం జరిగేలా చూస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ రాజగోపాల్‌రెడ్డి, స్టేట్ డైరెక్టర్ సుందరరామిరెడ్డి, శ్రీరాములు, ఎంఆర్ ఎఫ్ టైలర్ గుర్రంపాటి రమణారెడ్డి, డాక్టర్ శ్రీను, చెన్నక్రిష్ణారెడ్డి, గుర్రంపాటి క్రిష్ణారెడ్డి, మున్సిపల్ వైస్‌చైర్మన్ గోపాల్ స్వామి, గాజులపల్లె కేశవరెడ్డి, కౌన్సిలర్ రామ్మోహన్ ఉన్నారు.

గ్యాస్ లారీకి తప్పిన భారీ ప్రమాదం

ముద్దనూరు, ఫిబ్రవరి14, ప్రభాతవార్త:

మండలంలోని గంగాదేవి పల్లి గ్రామ సమీపాన శనివారం ఉదయం రోడ్డు ప్రమాదం జరిగింది. తాడిపత్రి వైపు వెళ్తున్న లారీ రిపేర్ కారణంగా రోడ్డు పక్కన ఆగి ఉండగా.. ఇండియన్ గ్యాస్ ఫుల్ సిలిండర్ లోడుతో వెళ్లుతున్న మరో లారీ వెనుక నుంచి ఢీ కొట్టింది. లారీ ముందు భాగం నుజ్జు నుజ్జు అయి డ్రైవర్ సుబ్బారాయుడు కి స్వల్ప గాయాలయ్యాయి. స్థానికులు టోల్ఫ్రీ 108 వాహనంలో ముద్దనూరుకు తరలించారు. సిలిండర్లో వెళ్తున్న లారీకి ఎటువంటి ప్రమాదం జరగకపోవడంతో పెను ప్రమాదం తప్పిందని స్థానికులు ఊపిరి పీల్చుకున్నారు.

మహాశివరాత్రికి సర్వం సిద్ధం

కేవీపల్లె ఫిబ్రవరి 14 ప్రభాతవార్త:

మండలంలోని గోరంట్లపల్లె పంచాయతీ జంగంపల్లెలో వెలసిన శ్రీ భ్రమరాంభిక సమేత శ్రీ మల్లిఖార్జునస్వామి ఆలయంలో మహాశివరాత్రికి సర్వం సిద్ధంగా చేశారు. ఆలయాన్ని విద్యుద్దీపాలతో, వివిధ రకాల పుష్పాలతో శోభాయమానంగా ఆలంకరించారు. మహాశివరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఆదివారం మూలమూర్తులకు రుద్రాభిషేకము. సహస్ర లింగార్చన. వేదపారాయణము, గణపతి హోమము, రుద్రహోమము, మృత్యుంజయ హోమం, లఘు పూర్ణాహుతి. ప్రత్యేక పూజలు ఉంటాయని నిర్వహకులు తెలిపారు. స్వామి, అమ్మవార్లకు కల్యాణోత్సవం, లింగోద్భవ కార్యక్రమం, రాత్రి జాగారం, సాంస్కృతిక కార్యక్రమాలు ఉంటాయని తెలిపారు.

విద్యతో వ్యక్తిత్వ వికాసం, దేశ సమగ్రత సాధ్యం

నందలూరు, ఫిబ్రవరి 14 ప్రభాతవార్త :

విద్యాభ్యాసం మనిషి ప్రవర్తనను మార్చి శాంతి, సమగ్రతతో కూడిన సమాజ నిర్మాణానికి దోహదపడుతుందని డాక్టర్ పసుపులేటి శంకర్ అన్నారు. అమెరికాకు చెందిన గ్లోబల్ హ్యూమన్ పీస్ యూనివర్సిటీ ఆధ్వర్యంలో చెన్నై మైలాపూర్‌లోని భారతీయ విద్యాభవన్‌లో నిర్వహించిన గౌరవ డాక్టరేట్ ప్రదానోత్సవంలో ముఖ్య అతిథిగా పాల్గొని ఆయన మాట్లాడారు. గౌరవ డాక్టరేట్ అందుకున్న వారిపై సమాజాభివృద్ధికి మరింత బాధ్యత ఉంటుందని పేర్కొన్నారు. దేశ సార్వభౌమత్వం, జాతీయ ఐక్యత బలోపేతానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో యూనివర్సిటీ ప్రతినిధులు, న్యాయ నిపుణులు, ప్రభుత్వ అధికారులు, వివిధ రాష్ట్రాలకు చెందిన ప్రముఖులు పాల్గొన్నారు. విభిన్న రంగాల్లో సేవలందించిన వారికి డాక్టర్ శంకర్ చేతుల మీదుగా గౌరవ డాక్టరేట్ పురస్కారాలు అందజేశారు.

నాగ్నెడ్ల రామసుబ్బమ్మ మృతి బాధాకరం

బద్వేలు అర్బన్ ఫిబ్రవరి 14 ప్రభాతవార్త :

అఖిల భారత రెడ్డి సేవా సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు నాగేండ్ల వెంకటసుబ్బారెడ్డి మాతృమూర్తి రామ సుబ్బమ్మ (70) శుక్రవారం మృతి చెందారు, శనివారం వెంకట సుబ్బారెడ్డి స్వగ్రామం ఎత్తు రాజుపల్లెలోని అంత్యక్రియల కార్యక్రమాన్ని నిర్వహించారు,రామసుబ్బమ్మ మృతి విషయం తెలుసుకున్న కడప జిల్లా డిసిసి బ్యాంక్ చైర్మన్ మంచూరు సూర్యనారాయణ రెడ్డి, రైల్వే కాంట్రాక్టర్ అరవ శ్రీనివాసరెడ్డి, అఖిల భారత రెడ్డి సేవా సంఘం నియోజకవర్గ అధ్యక్షులు ఒంగోలు నరసింహారెడ్డి తో పాటు పలువురు మృతి చెందిన రామసుబ్బమ్మ భౌతికయానికి పూలమాలవేసి ఘన నివాళులర్పించారు, అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు, ఈ కార్యక్రమంలో ఓసి సంఘం రాష్ట్ర అధ్యక్షులు కందనూరు వెంకటసుబ్బారెడ్డి మాజీ జెడ్పిటిసి బీరం జయరాంరెడ్డి, సీనియర్ పాత్రికేయులు చిన్నపరెడ్డి, అఖిల భారత రెడ్డి సంఘం బద్వేలు అధ్యక్షులు ఒంగోలు నరసింహారెడ్డి, టిడిపి నాయకులు శివరామరెడ్డి పాల్గొన్నారు.

ముఖ్యమంత్రి సంజీవయ్య చరితార్థుడు

బి. కొత్తకోట ఫిబ్రవరి 14 ప్రభాతవార్త :

ఆంధ్ర రాష్ట్రానికి చెందిన దివంగత మాజీ ముఖ్యమంత్రి దామోదరం సంజీవయ్య ఉమ్మడి రాష్ట్రంలో మొదటి దళిత ముఖ్యమంత్రిగా చిన్న వయసులోనే పదవి పొందడం చారిత్రాత్మకమని మండల విద్యాశాఖ అధికారి ఆర్.రెడ్డి శేఖర్ కొనియాడారు. శనివారం బి. కొత్తకోట లో దామోదరం సంజీవయ్య జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఈఓ మాట్లాడుతూ దామోదరం సంజీవయ్య కర్నూల్ ప్రాంతంలో జన్మించి సమసమాజ స్థాపన, శ్రీ శిశు సంక్షేమం, దళిత వర్గాల అభ్యున్నతి, కార్మిక హక్కుల రక్షణ కొరకు పాటు పడ్డారని కొనియాడారు. ఆయన రాష్ట్ర ముఖ్యమంత్రిగా మరియు కేంద్ర మంత్రిగా రాష్ట్ర అభివృద్ధి కోసం విశేష కృషిచేసిన ఘనత దక్కించుకున్నట్లు తెలిపారు. ఆయన జీవితం ప్రతి ఒక్కరికి ఆదర్శవంతం కావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ కార్యాలయ సిబ్బంది ఊబేదుల్లా, నరసింహులు, ఆదినారాయణ, రమేష్, విద్యార్థులు,తదితరులు పాల్గొన్నారు.

శ్రీశైలం శివరాత్రి ఉత్సవాల్లో పీలేరు కూచిపూడి బృందం ప్రతిభ

పీలేరు , ఫిబ్రవరి 14 ప్రభాతవార్త:

శ్రీశైలం భ్రమరాంబాసమేతి శ్రీ మల్లికార్జున స్వామి మహాశివరాత్రి ఉత్సవాల్లో పీలేరుకు చెందిన శ్రీ కృష్ణ డ్యాన్స్ స్టూడియో కూచిపూడి బృందం ప్రదర్శనలిచ్చి విశేష ప్రతిభ చూపారు. శ్రీ కృష్ణ డ్యాన్స్ స్టూడియోకు చెందిన బన్నీ మస్తాన్ బృందం కూచిపూడి ప్రదర్శన ఇచ్చారు. వారి ప్రతిభను అభినందిస్తూ ఆలయ చైర్మన్ రమేష్నాయుడు, ఈవో శ్రీనివాసురావు చేతుల మీదుగా నృత బృందం ప్రశంసాపత్రాలు పొందారు.

విద్యార్థి మృతి

కలసపాడు, ఫిబ్రవరి 14 ప్రభాతవార్త:

మండలంలోని పుల్లారెడ్డిపల్లి గ్రామానికి చెందిన రాచకొండ చిన్న గురయ్యా తల్లి గురమ్మ కుమారుడు రాచకొండ గురు తేజ, 17 స్థానిక కలసపాడు లోని ఎస్కే హైస్కూల్ నందు పదవ తరగతి చదువుతున్నాడు. ఇతనికి గత కొన్ని సంవత్సరాల నుంచి చర్మవ్యాధి కారణంగా ఆసుపత్రులలో చూపించినను తగ్గక పోవడంతో, చదువుపైన శ్రద్ధ చూపకపోవడంతో పదవ తరగతి పరీక్షలు సరిగా చదవలేక శుక్రవారం రాత్రి భోజనం చేసిన తర్వాత చదువుకోవడానికి ఒక రూము లోకి వెళ్లి చర్మవ్యాధికి మందు పూసుకుని చదువుకుంటానని అతని తల్లికి చెప్పి సుమారు 10 గంటల సమయంలో తన తల్లి చూడగా రూములో ఫ్యానుకు ఉరి వేసుకొని ఉన్నాడు. వాళ్ళ అమ్మ చుట్టుపక్కల వాళ్లను పిలిచి వారి సహాయంతో కిందికి దించి కలసపాడులోని ఆర్ఎంపీ డాక్టర్ వద్ద చూపించగా అప్పటికే గురుతేజ చనిపోయినట్లు ఆయన తెలిపారు. ఈ విషయమై కలసపాడు పోలీసులు శివశంకర్ కేసు నమోదు చేసి పోస్టుమార్టం నిమిత్తం పోరుమామిళ్ల ప్రభుత్వ ఆసుపత్రికి బాడీని తరలించారు కేసు నమోదు చేసి విచారిస్తున్నారు. చావుకు ఎటువంటి కారణాలు లేవని మృతుని తల్లి గుర్రమ్మ పోలీసులకు తెలిపింది. గురుతేజ మరణ వార్త పుల్లారెడ్డి పల్లె గ్రామంలో విషాదఛాయలు అమలుకున్నాయి.

ఘనంగా మహాశివరాత్రి ఉత్సవాలు.!

మైదుకూరు,ఫిబ్రవరి 14, ప్రభాతవార్త:

శ్రీ లక్ష్మీ మాధవరాయ స్వామి ఆలయ ప్రాంగణంలో వెలసినటువంటి శ్రీ భీమేశ్వర స్వామి(మరకత లింగం) పార్వతి సమేత మహాశివరాత్రి ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నట్లు శ్రీ లక్ష్మీ మాధవరాయ స్వామి యూత్ లియజేశారు. తెల్లవారుజామున సుప్రభా ఉత్త రుద్రాభిషేకతో పూజా కయంకారాలు ప్రారంభిస్తారు. అనంతరం అంకురార్పణవనం దీక్ష కంకణదారులు అఖండ స్థానం మండప ఆరాధన సర్వదేవత వాహనం బజారోహణం విగ్రహమూర్తుల మంగళ స్నానాలు సర్వదేవత శో డాశోపచార ప్రత్యేక పూజలు శాంతిహోమం మొదలైన కార్యక్రమాలు నిర్వహిస్తారు. సాయంత్రం నాలుగు గంటలకు భీమేశ్వర స్వామి పార్వతి దేవి కళ్యాణం చూడ కన్నులు ముచ్చటగా నిర్వహిస్తారు.అనంతరం భీమేశ్వర స్వామి పార్వతీదేవులు పురవీధులలో మంగళ వాయిద్యాలు, కోలాటాల నడుమ ఊరేగింపు కార్యక్రమం ఉంటుంది తదానంతరం లింగోద్భవ కాలం సామూహిక రుద్రాభిషేకాల జాగరణ నిర్వహిస్తారు శివపార్వతుల కల్యాణ అనంతరం మాధవరాయ స్వామి యూత్ వారి ఆధ్వర్యంలో అన్న ప్రసాదమైన కార్యక్రమం జరుగుతుంది. కార్యక్రమానికి మైదుకూరు గ్రామ ప్రజలందరూ పాల్గొని దిగ్విజయం చేయవలసిందిగా సభ్యులు తెలిపారు .

శివరాత్రి మహోత్సవానికి ముస్తాబైన పూలకొండ

కలికిరి, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త:

మండలంలోని శివాలయాలు మహాశివరాత్రి పండగ సందర్భంగా ప్రత్యేక అలంకరణలతో ముస్తాబయ్యాయి. మండలంలోని గుట్టపాలెం పంచాయతీ కె.బర్నేపల్లి సమీపంలో ఉన్న పూలకొండలోని శ్రీ మల్లేశ్వర స్వామి బ్రమరాంబ అమ్మవార్ల ఆలయాన్ని ధర్మకర్తలు ప్రత్యేక అలంకరణతో అలంకరించారు. మండల కేంద్రంలో ఉన్న శివాలయాలు, మేడికుర్తిలోని శివాలయాన్ని ఆలయ దర్మకర్తలు ప్రత్యేకంగా అలంకరించి స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు. ఆదివారం మహాశివరాత్రి పండగ సందర్భంగా ఆలయాలకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ప్రత్యేక చర్యలు చేపట్టారు. గుట్టపాలెం గ్రామ పంచాయతీలో వెలసిన శ్రీ మల్లేశ్వరస్వామి, బ్రమరాంబ ఆలయంలో సోమవారం ఉదయం 10 గంటలకు అన్నదాన కార్యక్రమాలు ప్రారంభమవుతాయని ధర్మకర్తలు బాలరెడ్డప్పనాయుడు, డా.వెంకటేస్వామిలు తెలిపారు. సోమవారం మధ్యాహ్నం 2 గంటలకు శ్రీమల్లేశ్వరస్వామి, బ్రమరాంబ కల్యాణ మహోత్సవ కార్యక్రమం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమానికి భక్తులు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వారు కోరారు.

ప్రజాహితంగా వార్షిక బడ్జెట్

సుండుపల్లె, పిబ్రవరి 14,ప్రభాతవార్త :

రాష్ట్ర బడ్జెట్ అన్ని రకాల వర్గాలకు సమన్యాయం జరిగేలా రూపొందించారని గత ప్రభుత్వ హయాంలో అప్పుల ఊబిలోకి నెట్టిన రాష్ట్రాన్ని ఆర్థికంగా బలోపేతం చేసేందుకు ఈ బడ్జెట్ ఎంతో ఉపయోగపడుతుందన్నారు. గత వైసీపీ ప్రభుత్వ వైఫల్యాలన్నింటినీ కూటమి ప్రభుత్వం సవరణ చేస్తుందని గత వైసీపీ ప్రభుత్వ హయాంలో అన్ని రకాల వ్యవస్థలన్నింటినీ నిర్వీర్యం చేసేసిందని ప్రస్తుత కూటమి ప్రభుత్వం స్వర్ణాంధ్ర నిర్మాణానికి పునాదులు వేస్తూ వెనకబడిన వర్గాల వారికి సంక్షేమమే ధ్యేయంగా నిధులు కేటాయింపు చేశారన్నారు. విద్య మరియు ఆరోగ్యం విద్యారంగంలో విప్లవాత్మక మార్పులు ప్రభుత్వ ఆసుపత్రుల్లో అత్యాధునిక సౌకర్యాల కోసం భారీగా నిధులు కేటాయించడం పట్ల ప్రతి సామాన్యుడికి ఎంతో మేలు చేకూరుతుందని అలానే మహిళా సంక్షేమానికి స్త్రీ శక్తి మరియు దీపం పథకం ద్వారా ఉచిత గ్యాస్ సిలిండర్లు మహిళలకు అందడంతో పాటుగా ఆర్థిక సాయం అందించే అన్ని రకాల పథకాలపై ప్రజలందరూ హర్షం వ్యక్తం చేస్తున్నారనన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ గార్ల సమష్టి కృషితో ఈ బడ్జెట్ నిదర్శనమని జనసేన నేత రామా శ్రీనివాస్ ప్రజల తరపున కృతజ్ఞతలు తెలియజేస్తూ. జనసేన తెలుగుదేశం బీజేపీ శ్రేణులు కూటమి నేతలు ఈ బడ్జెట్ వల్ల కలిగే ప్రయోజనాలను గ్రామస్థాయిలోకి చేరేలా ప్రతి ఒక్కరూ తమ వంతు కృషి చేయాలని కోరారు.

నాగమ్మ భౌతిక కాయనికి శ్రేదాంజలి

సుండుపల్లె, పిబ్రవరి 14,ప్రభాతవార్త :

మండలంలోని తిమ్మసముద్రం గ్రామపంచాయతీ కస్పాలో తెలుగుదేశం సీనియర్ నేత పరుచూరి మోహన్ నాయుడు మాతృమూర్తి నాగమ్మ గారి పార్థివదేహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించి ఆమె ఆత్మకు శాంతి కలగచేయలని ఆ భగవంతుని వేడుకున్నారు. తదనంతరం జనసేన కూటమి శ్రేణులు పలువురు గ్రామస్థులతో కలిసి వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.

కూటమి నాయకుల సంబరాలు

ప్రొద్దుటూరు అర్బన్ ఫిబ్రవరి 14 ప్రభాతవార్త

ప్రొద్దుటూరు నియోజకవర్గానికి యునాని మెడికల్ కళాశాల 70 కోట్ల రూపాయలతో మంజూరు అయినందున ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి ఆదేశానుసారం శనివారం ప్రొద్దుటూరు తెలుగుదేశం పార్టీ కార్యాలయం వద్ద భారీ కేకు కట్ చేసి కూటమి ప్రభుత్వ నాయకులు సంబరాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ నంద్యాల రాఘవరెడ్డి ,మాజీ ఎమ్మెల్సీ బచ్చల పుల్లయ్య ,రాష్ట్ర షేక్ వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ ముక్తియార్,నంద్యాల ఆనంద్ భార్గవ్ రెడ్డి,రాష్ట్ర వాల్మీకి కార్పొరేషన్ డైరెక్టర్ నల్లబోతుల నాగరాజు,రాష్ట్ర ఉప్పర కార్పొరేషన్ డైరెక్టర్ టీడీపీ ప్రొద్దుటూరు మండలం అధ్యక్షుడు పేట చంద్రశేఖర్,రాష్ట్ర విశ్వబ్రాహ్మణ సంక్షేమ డైరెక్టర్ శ్రీనివాసాచారి,తెలుగుదేశం పార్టీ కడప జిల్లా ప్రధాన కార్యదర్శి వైయస్ జబీవుల్లా, బీజేపీ కడప జిల్లా జనరల్ సెక్రెటరీ కోనేటి ప్రదీప్ రెడ్డి ,జనసేన సుంకర మురళీ,మంచి శివకుమార్,టీడీపీ కడప జిల్లా అధికార ప్రతినిధులు ఘంటసాల వెంకటేశ్వర్లు గారు,చరణ్,టీడీపీ పట్టణ అధ్యక్షుడు చల్లా రాజగోపాల్ యాదవ్, కొత్తపల్లె పంచాయతీ సర్పంచ్ కొనిరెడ్డి శివచంద్రారె

జీవాల సంత ప్రారంభం

యర్రగుంట్ల ఫిబ్రవరి 14, ప్రభాతవార్త:

స్థానిక కడప రోడ్డులోని వ్యవసాయ మార్కెట్ ప్రాంగణంలో శనివారం పశువుల సంతను ఎన్డీఏ కూటమి మండల ఇంచార్జ్ మధుసూదన్ రెడ్డి, మార్కెట్ యార్డ్ చైర్మన్ నాగరాజు, వైస్ చైర్మన్ జగదీశ్వర్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా మధుసూదన్ రెడ్డి విలేకరులతో మాట్లాడుతూ 6.50 ఎకరాల విస్తీర్ణంలో రైతులకు, వ్యాపారులకు సౌకర్యంగా జీవాలు, పశువులు అమ్మ కదారులు,కనుగోలు దారులు సంతలో పాల్గొని వ్యాపారం కొనసాగించడం ద్వారా మార్కెట్ యార్డ్ మరింత అభివృద్ధికి దోహతపడుతుందని జమ్మలమడుగు ఎమ్మెల్యే ఆదినారాయణ రెడ్డి, కడప జిల్లా టిడిపి అధ్యక్షుడు భూపేష్ రెడ్డి అధికారులతో చర్చించి జీవాల సంతను ప్రారంభించడం జరిగిందని దీనిని రైతులు, వ్యాపారులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున రైతులు,కనుగోలుదారులు, వ్యాపారులు, ఎన్డీఏ నాయకులు పాల్గొన్నారు.

ప్రసన్న వెంకటేశ్వర స్వామికి పూజలు

సుండుపల్లె, ఫిబ్రవరి 14,ప్రభాతవార్త :

మండల పరిధిలోని ఆరోగ్యపురంలో వెలసిన శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి ఆలయంలో స్వామివారికి పూల అలంకరణ, అనంతరం ధూప దీప నైవేద్యం సమర్పించడం జరిగినది. దేవాలయంలో ఉన్నటువంటి గరుడ స్వామి వారికి, ఆంజనేయ స్వామి వారికి మరియుతులసి మాతకి గణపతి స్వామి వారికి పూల అలంకరణ మంత్రం ధూప దీప నైవేద్యం సమర్పించడం జరిగినది వచ్చిన భక్తులకి తీర్థప్రసాదాలు ఇవ్వడం జరిగినది అర్చక స్వామి అమ్మునాయక్ తెలియజేసారు.

విద్యారంగానికి నిధులు కేటాయించాలి

ఎడ్యుకేషన్ ఏప్రిల్ 14 ప్రభాతవార్త :

రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన మొత్తం బడ్జెట్ 3,22,359 కోట్లలో పాఠశాల విద్యారంగానికి 32,308 కోట్లు మాత్రమే కేటాయించారని. ఇది మొత్తం బడ్జెట్‌లో కేవలం పది శాతం మాత్రమే. అంటే మొత్తం బడ్జెట్‌లో 0.79 శాతం మాత్రమే ఉండటం అత్యంత నిరాశాజనకమని పీడీఎస్‌యు రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎం. అంకన్న పేర్కొన్నారు.రాష్ట్రంలోని విశ్వవిద్యాలయాలు, డిగ్రీ మరియు పీజీ కళాశాలలు నేడు నిధుల కొరత, బోధనా సిబ్బంది ఖాళీలు, మౌలిక వసతుల లోపాలతో తీవ్రమైన సమస్యలు ఎదుర్కొంటున్నాయి. ఇటువంటి పరిస్థితుల్లో ఉన్నత విద్యకు అతి తక్కువ నిధులు కేటాయించడం విద్యార్థుల భవిష్యత్తుతో ఆటలాడటమేనని ఆయన విమర్శించారు.అందువల్ల తక్షణమే ఉన్నత విద్యకు మొత్తం బడ్జెట్‌లో కనీసం 10 శాతం నిధులు కేటాయించాలని, అలాగే విద్యారంగానికి సమగ్రంగా 20 శాతం నిధులు కేటాయించి ప్రభుత్వ విద్యా వ్యవస్థను బలోపేతం చేయాలని పీడీఎస్‌యు డిమాండ్ చేస్తుందని ఎం. అంకన్న స్పష్టం చేశారు.

అధికారులపై చర్యలు తీసుకోవాలి

ఎడ్యుకేషన్ ఫిబ్రవరి 14 ప్రభాతవార్త:

మున్సిపల్ హైస్కూల్ ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయురాలు ఆత్మహత్యకు కారణమైన జిల్లా విద్యాశాఖ అధికారి, ఉప విద్యాశాఖ అధికారిలపై చర్యలు తీసుకోవాలని ఎస్.ఎఫ్.ఐ, ఏ.ఐ.ఎస్.బి, పి.ఎస్.యూ ఆధ్వర్యంలో కడప కలెక్టరేట్ ముందు ఆందోళన నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఏ.ఐ.ఎస్.బి రాష్ట్ర అధ్యక్షులు సగిలి రాజేంద్ర ప్రసాద్, ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు జాల సుమంత్, పి.ఎస్.యూ జిల్లా కార్యదర్శి దార గోపి, ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు రాహుల్‌లు మాట్లాడుతూ తనకు ఇష్టం లేకున్నా సీనియర్స్‌ని కాదని తనకు ఇంచార్జ్ ఇవ్వడంతో పని వత్తిడి తట్టుకోలేక ఫిబ్రవరి 6న తమ నివాసంలో ఆత్మహత్యకు ప్రయత్నించడం జరిగిందని, ఆ సమయంలో ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయురాలు తన ఆత్మహత్యకు డీఈవో, డిప్యూటీ డీఈవో లే కారణమని వాట్సాప్ మెసేజ్ ద్వారా తోటి ఉపాధ్యాయులకు తెలిపి ఆత్మహత్యయత్నంకు పాల్పడిందన్నారు. వాయిస్ మెసేజ్‌ను మరణ వాంగ్మూలంగా తీసుకొని కేసు నమోదు చేసి అరెస్ట్ చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు అఖిలేష్, కార్తీక్, ఏ.ఐ.ఎస్.బి నాయకులు అఖిల్, దిలీప్, ప్రణయ్, పి.ఎస్.యూ నాయకులు పాల్గొన్నారు.

9మంది పేకాటరాయుళ్ళపై కేసు నమోదు

బోయకొండ(చౌడేపల్లి), ఫిబ్రవరి 14 ప్రభాతవార్త

అరెస్టు అయిన పేకాటరాయుళ్ళు

పేకాటాడుతున్న 9మందిపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ నాగేశ్వరరావు తెలిపారు. ఆయన కథనం మేరకు మండలంలోని శక్తిక్షేత్రం బోయకొండ భవానీనగర్‌లోని యాత్రీకులకు అద్దెకు ఇచ్చే జగదీష్ బిల్డింగ్స్‌నందు పేకాట ఆడుతున్నట్లుగా సమాచారం వచ్చింది. వెంటనే వెళ్ళి దాడి చేసారు. ఈ దాడిలో మదనపల్లి, కర్ణాటక రాష్ట్ర బెంగళూరు, ముళబాగల్ ప్రాంతాలకు చెందిన 9 మందిని అదుపులోకి తీసుకొని వారి నుంచి రూ. 1,78,500లు, 9సెల్‌ఫోన్లు, 52పేకముక్కలను స్వాధీన పరచుకొని కేసు నమోదు చేసినట్లు ఆయన వివరించారు.

ఎస్టీయు జిల్లా కార్యవర్గంలోకి 8మంది ఎంపిక

-జిల్లా సహాధ్యక్షుడుగా లింగమూర్తి యాదవ్

చౌడేపల్లి, ఫిబ్రవరి 14 ప్రభాతవార్త



లింగమూర్తిని సన్మానిస్తున్న ఎస్టీయు నాయకులు

జిల్లా ఎస్టీయు నూతన కార్యవర్గంలోకి చౌడేపల్లి మండలానికి చెందిన 8మంది ఉపాధ్యాయులను ఏకగ్రీవంగా ఎన్నుకొన్నారు. ఎస్టీయు జిల్లా సహాధ్యక్షుడుగా లింగమూర్తి యాదవ్‌ను ఎన్నుకొన్నారు. అన్నమయ్య జిల్లా కేంద్రం మదనపల్లిలో జరిగి ఎన్నికల్లో కార్యదర్శిగా అంజలి, ఆర్థిక కమిటీ సభ్యుడిగా ఆంజనేయులు, ఆర్గనైజింగ్ కార్యదర్శిగా మురళీమోహన్, సిపిఎస్ కమిటీ సభ్యులుగా మునిరాజ, రవీంద్ర, సాంస్కృతిక ప్రచారకమిటీ సభ్యులుగా నారాయణయాదవ్, నాగరాజ ఎన్నికయ్యారు. చౌడేపల్లి నుంచి నూతన కార్య వర్గంలోకి తీసుకొన్నందుకు వారు కృతజ్ఞతలు తెలిపారు. ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న సమస్య సాధనలో ఎస్టీయు పెద్దన్న పాత్ర పోషిస్తుందని ఈ సందర్భంగా వారన్నారు.

రాష్ట్ర బడ్జెట్ అంకెల గారిడి తప్పా ఇంకేమి లేదు

సిపిఎం జిల్లా కార్యదర్శి శ్రీనివాసులు

మదనపల్లె, ఫిబ్రవరి 14 ప్రభాతవార్త :

రాష్ట్ర బడ్జెట్ అంకెల గారిడి తప్పా ఇంకేమిలేదని, అన్నమయ్య జిల్లాకు బడ్జెట్ కేటాయింపుల్లో శూన్యమని సిపిఎం జిల్లా కార్యదర్శి శ్రీనివాసులు తెలిపారు. శనివారం సిపిఎం కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ అసెంబ్లీలో ఆర్థికమంత్రి పయ్యావుల కేశవ్ ప్రవేశపెట్టిన బడ్జెట్ పద్దుల బడ్జెట్ కాదని,సంక్షేమాన్ని, అభివృద్ధిని జొడెద్దుల్లాగా నడిపే బడ్జెట్ అని కూటమి ప్రభుత్వం గొప్పలు చెప్పుకొంటోంది తప్పా అన్నమయ్య జిల్లాకు తీవ్ర ద్రోహం చేసిందన్నారు. బడ్జెట్‌లో అప్పులు, ప్రజలపైన బారాలు, అంబాని, ఆదానిలకు ఒడ్డించడం తప్ప ఇంకేమి లేదన్నారు. రైతాంగానికి, వ్యవసాయ కూలీలకు ఏ మాత్రం ప్రయోజనం చేకూర్చేవిధంగా లేదన్నారు. లేబర్ కోడ్‌ల రద్దుకై ఉద్యమాలు చేసినా, సమ్మె చేపట్టినా ప్రభుత్వానికి చీమకుట్టినట్లు కూడా లేదన్నారు. కడప బెంగుళూరు రైల్వేలైన్‌కు బడ్జెట్‌లో ఊసేలేదన్నారు. మదనపల్లెకు ఏమాత్రం బడ్జెట్‌లో ప్రవేశపెట్టకపోవడం భాదాకరమన్నారు.

పేదల పెన్నిధి దామోధరం సంజీవయ్య

చౌడేపల్లి, ఫిబ్రవరి 14 ప్రభాతవార్త



ప్రసంగిస్తున్న నాయకులు

నిరాడంబరతకు నిలువుటద్దంగా పేదల పెన్నిధిగా నిలిచిన రాష్ట్ర తొలి దళిత ముఖ్యమంత్రి దామోధరం సంజీవయ్య అని పలువురు కొనియాడారు. మాజీ ముఖ్యమంత్రి దివంగత దామోధరం సంజీవయ్య 105వ జయంతిని పురస్కరించుకొని స్థానిక ఎస్సీ బాలికలు, బాలుర వసతి గృహంలో వేడుకలను నిర్వహించారు. ఆయన చిత్ర పటానికి పూల మాలలేసి నివాళులర్పించారు. అంబేద్కర్ భవన వ్యవస్థాపక అధ్యక్షుడు బ్యాంకు రెడ్డెప్ప, సిపిఎం మండలాధ్యక్షుడు డాక్టర్ చంద్ర, మాజీ సర్పంచు వేణుగోపాల్, బహుజన సేవాసమితి నాయకులు కృష్ణమూర్తి, బస్టాండ్ శేఖర్, వార్డన్లు సురేష్‌రెడ్డి, దీపారాణి, విద్యార్థులు పాల్గొన్నారు.

కొత్తకలాలు కొత్త గళాలకు ఆహ్వానం

ప్రొద్దుటూరు అర్బన్, ఫిబ్రవరి 14 ప్రభాతవార్త

అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవ సందర్భంగా నూతన కవులను, గాయకులను ప్రోత్సహించేందుకు నూతనంగా రచయితలు చేస్తున్న వారికి వేదికను కల్పించనున్నట్లు సాహిత్య కళాభారతి కార్యదర్శి జింకా సుబ్రమణ్యం ఒక ప్రకటనలో తెలిపారు. ఫిబ్రవరి 21వ తేదీన మాతృభాష దినోత్సవాన్ని పురస్కరించుకొని యువ కవులను, గాయకులను ప్రోత్సహించడంతోపాటు విద్యార్థులకు వ్యాసరచన, వక్తృత్వ పోటీలను ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. కవులు గాయకులు తమ పేర్లను జింకా సుబ్రమణ్యం ఫోన్ నెంబర్ 9704651414 ఫోన్ చేసి నమోదు చేసుకోవాలని తెలిపారు. స్నేహ సేవ సమితి అధ్యక్షుడు మధుసూదన్ రెడ్డితో కలిసి ఈ కార్యక్రమం చేస్తున్నట్లు తెలిపారు.

దుమ్ముతో అల్లాడుతున్న వాహనదారులు ప్రజలు

తొండూరు ఫిబ్రవరి 14 ప్రభాతవార్త:

మండలంలోని తొండూరు మరియు మల్లెల ముద్దనూరు వరకు గల గ్రామాల మధ్య నాలుగు వరుసల రహదారి పనుల వలన వాహనదారులు గ్రామంలోని ప్రజలు దుమ్ముదులితో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. రోడ్డు పనుల కారణంగా పెద్ద వాహనములు, లారీలు రాకపోకలలో టూ వీలర్, త్రీ వీలర్ వాహనదారులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. ఎక్కడ గుంతలు ఉన్నాయో ఎక్కడ చదునగా ఉందో ఏమి అర్థం కాని పరిస్థితిల లో అటు వాహనదారులు ఇటు ప్రజలు పెద్ద వాహనాలు వెళ్లినప్పుడు దుమ్ములో మునిగి ఎటువైపు వెళ్ళాలో అర్థం కాని పరిస్థితులలో తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు దీనివలన అదుపుతప్పిగుంతలలో పడి వాహనదారులు దుమ్ము తుడుచుకొని వెళ్ళవలసిన పరిస్థితి ఎదురవుతున్నది సదరు కాంట్రాక్టర్ రోడ్డుకు నీటిని చల్లవలసిన బాధ్యత ఉన్నందున నీటిని చల్లి వాహనదారులకు ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చేయవలెనని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

అనిమియాపై ఉచిత రక్త పరీక్షలు

బద్వేల్ ఫిబ్రవరి 14 ప్రభాతవార్త:

బద్వేల్ పట్టణంలోని UPHC సురేంద్రనగర్ బాలుర హైస్కూల్లో శనివారం బెంగుళూరులోని సెయింట్ జాన్స్ మెడికల్ కాలేజీ ఆధ్వర్యంలో విద్యార్థులకు ఉచిత రక్త పరీక్షలు జరిగాయి, ఈ సందర్భంగా డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేటర్ అధికారి వెంగయ్య మాట్లాడుతూ, 14 నుండి 40 సంవత్సరాల వారికి రక్త పరీక్షలు ఉచితంగా చేయడం జరిగిందన్నారు. బాల బాలికలకు, స్త్రీలకు హిమేఫిలియా సికిల్ సెల్ అనీమియా, ఎర్ర రక్త కణాల అసాధారణలకు మొదలగు రక్త పరీక్షలు చేయడం హర్షనియమన్నారు. వ్యాధి నిర్ధారణ అయితే ఉచిత పరీక్ష మరియు కౌన్సిలింగ్ నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ పాఠశాల ప్రిన్సిపాల్ వెంకటసుబ్బారెడ్డి, హెల్త్ అసిస్టెంట్ వీరి జనార్దన్ రావు, ఏఎన్ఎం సుధా, ఉపాధ్యాయులు, ఆశలు పాల్గొన్నారు.

సొంత గడ్డ రుణం తీర్చుకుంటున్న మంత్రి

ప్రొద్దుటూరు అర్బన్, ఫిబ్రవరి 14 ప్రభాతవార్త

మంత్రి సత్యకుమార్ యాదవ్ ప్రొద్దుటూరుకు యునాని మెడికల్ కళాశాల మంజూరు చేయించి తన సొంత గడ్డ రుణం తీర్చుకున్నారని ఉపాధ్యాయ సంఘాల సమన్వయ వేదిక రాష్ట్ర గౌరవాధ్యక్షులు ఒంటేరు శ్రీనివాసులరెడ్డి, డాక్టర్ ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీ ఈసీ సభ్యులు డాక్టర్ వరుణ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు. ప్రొద్దుటూరు నియోజకవర్గానికి రూ.70 కోట్ల వ్యయంతో యునాని మెడికల్ కళాశాల మంజూరు అయిందని, ఈ కళాశాల మంజూరుకు మంత్రి సత్యకుమార్ యాదవ్ నిరంతరం కృషి చేసి, సంబంధిత శాఖలతో సమన్వయం చేస్తూ ప్రత్యేక చొరవ తీసుకున్నారని చెప్పారు. ఈ సందర్భంగా కళాశాల మంజూరు చేసినందుకు మంత్రి సత్య కుమార్ యాదవ్ ముఖ్య మంత్రి చంద్రబాబును కలిసి ధన్యవాదములు తెలియజేశారని, ఈ యునాని మెడికల్ కళాశాల ద్వారా ప్రాంతంలో వైద్య విద్యా అవకాశాలు విస్తరించి, ప్రొద్దుటూరు అభివృద్ధికి కొత్త దశ ప్రారంభం కానుందన్నారు. యునానీ కళాశాల మంజూరు చేసినందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, మంజూరుకు కృషి చేసిన మంత్రి సత్యకుమార్ యాదవ్, స్థానిక ఎమ్మెల్యే వరదరాజులరెడ్డిలకు వారు కృతజ్ఞతలు తెలియజేశారు.

రైతుల సంక్షేమమే మార్కెట్‌కమిటీ లక్ష్యం

ఛైర్మెన్ జంగాల శివరామ్

మదనపల్లె, ఫిబ్రవరి 14 ప్రభాతవార్త :

సమావేశంలో మాట్లాడుతున్న దృశ్యం

రైతుల సంక్షేమం కోసం మార్కెట్ కమిటీ పని చేస్తుందని ఛైర్మెన్ జంగాల శివరామ్, సెక్రటరీ జగదీష్‌లు తెలిపారు. శనివారం మార్కెట్‌యార్డులో మండీవ్యాపారులతో కలసి ఛైర్మెన్, సెక్రటరీలు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మార్చి 1నుంచి రైతులకు లాభదాయకం చేకూర్చేందుకు 15కేజీల క్రేట్లతో వేలంపాటలు నిర్వహించేలా చర్యలు తీసుకొంటున్నట్లు తెలిపారు. పెద్దక్రేట్‌లకు స్వస్థిపలకనున్నట్లు తెలిపారు. చెన్నై నుంచి 15కేజీల క్రేట్లను కొనుగోలు చేసిన మండీ వ్యాపారి మదనమోహన్‌రెడ్డిని అభినందించారు. మార్కెట్‌యార్డు నుంచి బయట రాష్ట్రాలకు వెళ్ళే టమోటా వాహనాలకు తప్పని సరిగా అనుమతులు ఉండాలన్నారు. సీజన్ ప్రారంభంలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకొంటామన్నారు. రైతుల సంక్షేమం కోసం కూటమి ప్రభుత్వం అనేక చర్యలు తీసుకుంటుందన్నారు. ఈసమావేశంలో మండీ వ్యాపారులు బాబు, రమేష్, మెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర బడ్జెట్‌లో మదనపల్లెకు శూన్యం

వైకాపా నియోజకవర్గ ఇన్‌చార్జ్ నిస్సార్‌అహ్మద్

మదనపల్లె, ఫిబ్రవరి 14 ప్రభాతవార్త :

రాష్ట్ర బడ్జెట్ కేటాయింపుల్లో నూతన అన్నమయ్య జిల్లా కేంద్రమైన మదనపల్లెకు శూన్యమంటూ వైకాపా నియోజకవర్గ ఇన్‌చార్జ్ నిస్సార్‌అహ్మద్ శనివారం ప్రకటనలో తెలిపారు. అన్నమయ్యజిల్లా అభివృద్ధికి నిధులు ఏవీ అంటూ ప్రశ్నించారు. రాష్ట్ర బడ్జెట్ కేవలం అంకెల గారిడి తప్పా ఏమి లేదని విమర్శించారు. రాష్ట్ర ప్రభుత్వం తరపున అసెంబ్లీలో ఆర్థికశాఖామంత్రి పయ్యావుల కేశవు ప్రవేశపెట్టిన బడ్జెట్ కూటమి ప్రభుత్వం గొప్పలు చెప్పుకోవడం తప్పా సంక్షేమాన్ని, అభివృద్ధిని విస్మరించిందన్నారు. బడ్జెట్‌లో రైతాంగానికి, వ్యవసాయ కూలీలకు ఏ మాత్రం ప్రయోజనం చేకూర్చే విధంగా లేదన్నారు. ముఖ్యంగా కడప-బెంగుళూరు రైల్వేలైన్, ఉక్కు పరిశ్రమకు నిధుల ఊసే లేదన్నారు. హంద్రీ-నీవా ప్రాజెక్టుకు అంతంత మాత్రంగానే నిధులు కేటాయించారన్నారు.

సంజీవయ్య జీవితాన్ని స్ఫూర్తిగా తీసుకోవాలి

జిల్లా సంయుక్త కలెక్టర్ శివనారాయణశర్మ

మదనపల్లె, ఫిబ్రవరి 14 ప్రభాతవార్త :

నివాళులర్పిస్తున్న దృశ్యం

దేశంలోనే మొదటి దళిత ముఖ్యమంత్రి ఎన్నికైన నాయకులు దామోదరం సంజీవయ్య జీవితాన్ని స్ఫూర్తిగా తీసుకొని సేవా దృక్పదాన్ని పెంచుకోవాలని జిల్లా సంయుక్త కలెక్టర్ శివనారాయణశర్మ పేర్కొన్నారు. శనివారం మదనపల్లె కలెక్టరేట్‌లోని పిజిఆర్ఎస్ హాలుల దామోదరం సంజీవయ్య 105వ జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం జేసి మాట్లాడుతూ దామోదరం సంజీవయ్య దళిత కుటుంబంలో పేదరికంలో పుట్టాడని అట్టడుగు స్థాయి నుంచి దేశంలో అత్యున్నత పదవులు అదిరోహించారన్నారు. టీచర్లకు పెన్షన్లు అందుతున్నాయంటే సంజీవయ్యే కారణం అన్నారు. సంజీవయ్య జీవితం నుంచి స్ఫూర్తిపొంది. జీవితానికి ఉపయోగపడే పనులు చేయాలన్నారు. అనంతరం జిల్లా విజిలెన్స్, పర్యవేక్షణ కమిటీ సభ్యులు, ఎమ్మార్పీఎస్ నాయకులు మాట్లాడారు. ఈ సమావేశంలో డిఆర్ఓ మధుసూదన్‌రావు, డైరెక్టర్లు వెంకటరమణ, భావన, వివిధశాఖల అధికారులు పాల్గొన్నారు.

కిడ్నీ రాకెట్ కేసులో మరో నిందితుడు అరెస్ట్

మదనపల్లె క్రైమ్, ఫిబ్రవరి 14 ప్రభాతవార్త.

మదనపల్లి కిడ్నీ రాకెట్ కేసులో మరో నిందితుడు నార్ల వెంకటేశ్వర్లును పోలీసులు అరెస్టు చేసినట్లు మదనపల్లి డి.ఎస్.పి మహేంద్ర, ఎస్ ఐ రహీముల్లాలు తెలిపారు. మదనపల్లి ఎస్పిఐ కాలనీలోని గ్లోబల్ ఆసుపత్రి కేంద్రంగా కిడ్నీ రాకెట్ వ్యవహారం గత ఏడాది వెలుగు చూడటం పాఠకులకు తెలిసిందే. ఈ కేసులో 11 మంది ఇప్పటికే అరెస్టు కాగా, తప్పించుకు తిరుగుతున్న కృష్ణాజిల్లా, కాండ్రేగులకు చెందిన ఎ 10 నిందితుడు నార్ల వెంకటేశ్వర్ల(47) ను అరెస్టు చేశారు.

ముఖ్యమంత్రికి పోస్ట్ కార్డ్ విన్నపాలు

మదనపల్లె క్రైమ్, ఫిబ్రవరి 14 ప్రభాతవార్త.

రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ మదనపల్లెలో ఉపాధ్యాయులు వినూత్న నిరసన చేపట్టారు. యునైటెడ్ టీచర్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు పెద్ద ఎత్తున సమీకృతమై, ముఖ్యమంత్రికి పోస్ట్‌కార్డ్‌ల ద్వారా విన్నవించారు. తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని కోరారు. 12వ పీఆర్సీ కమిషన్ చైర్మన్‌ను నియమించి, ప్రక్రియను వేగవంతం చేయాలన్నారు. పట్టణంలోని ప్రధాన తపాలా కార్యాలయం వద్ద ఉపాధ్యాయులు తమ వినతులను పోస్ట్‌కార్డ్‌ల రూపంలో ముఖ్యమంత్రి కార్యాలయానికి పంపారు. ముఖ్యమంత్రి మా మొర ఆలకించండి అంటూ నినదించారు. తమ సమస్యలపై ప్రభుత్వం సానుకూలంగా స్పందించని పక్షంలో ఆందోళనను మరింత ఉధృతం చేస్తామని నాయకులు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి పురం వెంకటరమణ డివిజన్ కన్వీనర్ సుధాకర్ నాయకులు బెల్లం సుధాకర్, గజేంద్ర, భార్గవి, ఉదయ్ కుమార్, ప్రసాద్, జులాన్ భాష, సుబ్రహ్మణ్యం, వేణు,కుమార్ తదితరులు మరియు ఉపాధ్యాయులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

మాధక ద్రవ్యాలపై అవగాహన సధస్సు

రామసముద్రం పిబ్రవరి 14 ప్రభాతవార్త

మండల కేంద్రంలోని జడ్పీ హైస్కూల్ శనివారం మాధక ద్రవ్యాలు (డ్రగ్స్) అబ్యూస్ అవేర్నెస్ ప్రోగ్రాం నిర్వహించిన హెచ్ఎం చిట్టి బాబు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎస్సై ఉమామహేశ్వర్‌రెడ్డి విద్యార్థులకు మాదకద్రవ్యాలు వినియోగించడం వలన కలిగే అనర్థాలపై విద్యార్థులతో ఎస్సై మాట్లాడుతూ డ్రగ్స్ కు అలవాటు పడకూడదని డ్రగ్స్ కి అలవాటు పడితే జీవితం చాలా నష్టపోవాల్సి వస్తుందని ఎవరైనా డ్రగ్స్ అమ్మిన, మరియు కొన్న వారికి కూడా నేరం చేసిన వాళ్ళు అవుతారు వీరిని వివిధ సెక్షన్ల ప్రకారం శిక్షించడం జరుగుతుందని, విద్యార్థులు చదువుపై ప్రత్యేక ద్రుష్టి పెట్టాలని చెడు అలవాట్ల జోలికి వెళ్ళకూడదని తల్లిదండ్రులు ఎంతో కష్టపడి చదివించి పిల్లలు మంచి ప్రయోజకులు కావాలని ఎంతో ఆశలు పెట్టుకుంటారని వారి నమ్మకానికి ఓమ్ము చేయకండి వచ్చే నెలలో పదవ తరగతి విద్యా ర్థులకు పరీక్షలు ఉన్నందున బాగా చదివి మంచి మార్కులతో ఉత్తీర్ణత సాధించి పై చదువులకు వెళ్లి మంచి పేరు ప్రక్యాతలు తీసుకురావాలన్నారు. ఈ కార్యక్రమంలోఎస్సై ఉమా మహేశ్వర్‌రెడ్డి హెచ్ఎం చిట్టి బాబు నారాయణస్వామి, మోహన్ రెడ్డి,భాస్కర్ పోలీస్ సిబ్బంది మహ్మద్ బాషా,కిరణ్ కుమార్ యాదవ్,పిడి రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

ప్లేస్మెంట్ వ్యూహాలు కెరీర్ విజయాలకు కీలకం

కురబలకోట ఫిబ్రవరి 14 ప్రభాతవార్త

మిట్స్ డీమ్డ్‌టుబీ యూనివర్సిటీ నందు కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజినీరింగ్ విభాగం వారు మిట్స్ ఐ.ఎస్ టి ఈ స్టూడెంట్ చాప్టర్ వారి ఆధ్వర్యంలో ఇంజినీరింగ్ మొదటి సంవత్సరం విద్యార్థుల కోసం"ప్లేస్‌మెంట్ ఎక్సలెన్స్ కోసం ముందస్తు ప్రణాళికా వ్యూహాలు" అనే అంశంపై శనివారం అతిథి ఉపన్యాస కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ప్లేస్‌మెంట్ ప్రణాళికలు మొదటి సంవత్సరం నుంచే ప్రారంభించడం ఎంత ముఖ్యమో వివరిస్తూ, కమ్యూనికేషన్ నైపుణ్యాలు, సాంకేతిక పరిజ్ఞానం, సమస్య పరిష్కార సామర్థం, వ్యక్తిత్వ వికాసం, రెజ్యూమే తయారీ విధానం, మాక్ ఇంటర్వ్యూల ప్రాధాన్యం, గ్రూప్ డిస్కషన్‌లో ఆత్మవిశ్వాసంతో పాల్గొనడం వంటి విషయాలను విద్యార్థులకు వివరించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ పి.రామనాథన్, విభాగాధిపతి డాక్టర్ ఎమ్. శ్రీ దేవి, అసిస్టెంట్ డీన్ డాక్టర్ కే.చంద్ర మోహన్, కోఆర్డినేటర్స్ డాక్టర్ ఆర్.సుధాకర్, డాక్టర్ జి అరుణ్ కుమార్ మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

వృద్ధురాలికి గాయాలు

మదనపల్లె క్రైమ్, ఫిబ్రవరి 14 ప్రభాతవార్త.

మదనపల్లె రైల్వే స్టేషన్‌లో బ్రిడ్జి పైనుంచి ట్రాక్ దాటుతున్న ఓ మహిళ కాలుజారి కిందపడి పడి గాయపడిన సంఘటన శనివారం మదనపల్లిలో చోటు చేసుకుంది. పోలీసుల సమాచారం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. చిత్తూరు జిల్లా సిటిఎం పెద్దపల్లి గ్రామానికి చెందిన వెంకటరమణ భార్య కె. రెడ్డమ్మ (65) తన సొంత పని నిమిత్తం మదనపల్లె రైల్వే స్టేషన్‌కు వచ్చారు. ప్లాట్‌ఫారమ్‌లను అనుసంధానించే ఎత్తైన మెట్ల మార్గం ద్వారా రైల్వే ట్రాక్ దాటి అటువైపునకు వెళ్తుండగా, ప్రమాదవశాత్తు ఆమె కాలుజారి మెట్లపై నుంచి కిందపడిపోయారు.ఈ ప్రమాదంలో ఆమెకు తీవ్ర గాయాలయ్యాయి. గమనించిన తోటి ప్రయాణికులు, రైల్వే సిబ్బంది వెంటనే స్పందించి ఆమెను చికిత్స నిమిత్తం మదనపల్లె జిల్లా ఆస్పత్రికి తరలించారు. ప్రస్తుతం ఆమె ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. ఘటనపై జిల్లా ఆస్పత్రి అవుట్ పోస్ట్ పోలీసులు వివరాలు సేకరించి కేసు నమోదు చేశారు.

ఇందనపొదుపుపై అవగాహన అవసరం

మదనపల్లె క్రైమ్, ఫిబ్రవరి 14 ప్రభాతవార్త.

ఇందనపొదుపుపై ప్రజలకు అవగాహన అవసరమని జిల్లా అగ్నిమాపక అధికారి ఆదినారాయణ తెలిపారు. శనివారం హెచ్‌పి గ్యాస్ డిస్ట్రిబ్యూటర్‌ల ఆధ్వర్యంలో స్థానిక తాజ్ హోటల్ ఎదురుగా గల పెట్రోల్ బంక్ నందు గ్యాస్ డెలివరీ బాయ్స్‌కు ఫైర్ సేఫ్టీ,ఇంధన పొదుపుపై అవగాహనా కార్యక్రమం నిర్వహించారు. సందర్భంగా ఆదినారాయణ రెడ్డి మాట్లాడుతూ ప్రజలకు ఎంతో అవసరమైన గ్యాస్, పెట్రోలు, డీజిల్ ఇంధనాల ఆవశ్యకత, వాటి పొదుపు తదితర అంశాలపై వివరించారు. అ

అభిషేకప్రియా - చౌడేపల్లి మృత్యుంజయా...!

చౌడేపల్లి, ఫిబ్రవరి 14 ప్రభాతవార్త



కోరిన వారి కొంగు బంగారం, లోకాన్ని సంరక్షించే పరమశివుడు శ్రీ అభీష్టధ మృత్యుంజయేశ్వరునిగా చౌడేపల్లిలో వెలిశాడు. ఎక్కడాలేని విధంగా జమీందారు ఇమ్మడి చిక్కరాయలు ఆలయాన్ని ప్రత్యేకంగా నిర్మించారు. నిత్యపూజలు నైవేద్యాలతో స్వామివారు దేదీప్యమానంగా విరాజిల్లుతున్నాడు. శాలివాహన శకం 1675లో అనగా క్రీస్తుశకం 1753వ సంవత్సరంలో ఇమ్మడి చిక్కరాయల ఏలుబడినందు ఈ ప్రాతముండేది. అప్పట్లో ఆవులపల్లి దుర్గాలు జమీందారులకు విడిది స్థలం. చిక్కరాయలు తనపరివారంతో ఆవులపల్లికి విడిదికోసం వెళ్ళారు. అక్కడ నిద్రిస్తుండగా పరమశివుడు కలలో ప్రత్యక్షమై దుర్గాల సమీపంలోని కోనేరులో తమ విగ్రహాలున్నాయనీ, వాటిని ప్రతిష్టించి ఆలయం నిర్మించాలని తెలిపారు. రాయలు కోనేరు వద్దకు వెళ్ళి చూడగా శివపార్వతులు, వినాయకుని విగ్రహాలు లభ్యమయ్యాయి. తన సొంత నివాసంలో ఆలయాన్ని నిర్మించాలని తలచిన రాయలు ఆస్థానానికి తిరుగుముఖం పట్టారు. వెళుతూ పొద్దుపోవడంతో చెట్లు, పొదలతో నిండిన ఓ ప్రాంతంలో రాత్రి బసచేశారు. ఆహ్లాదకరంగావున్న ఈ ప్రదేశం నచ్చిందనీ, ఇక్కడే ఆలయాన్ని నిర్మించాలని రాయలకు శివుడు మళ్ళీ కలలో చెప్పాడు. పరమశివుని ఆదేశాల మేరకు చిక్కరాయలు విగ్రహాలను ఇక్కడేవుంచి ఆలయ నిర్మాణాన్ని ప్రారంభించారు. దేశంలోని ఏనుగులు, గుర్రాల, కూలీలను పిలిపించి ఎక్కడాలేని విధంగా ఆలయ నిర్మాణం కొనసాగుతూ వచ్చింది. మధ్యలో రాయలకు జబ్బుచేసి ఆలయనిర్మాణం ఆగిపోయే స్థితికి వచ్చింది. దీంతో ఆయన ఆలయ నిర్మాణం పూర్తయ్యేవరకు తనను బ్రతికించాలని శివుణ్ణి వేడుకోగా ఆయనకు జబ్బు నయమైంది. తాను జీవించాలని కోరిన వెంటనే వరమిచ్చాడు కాబట్టి శివున్ని శ్రీ అభీష్టధ మృత్యుంజయేశ్వరునిగా పేరుమార్చి ఆలయ నిర్మాణం పూర్తిచేశాడు. ఆలయం ముందు 60అడుగుల ఏకశిలను ధ్వజస్తంభంగా ఏర్పాటుచేయాలని తలచిన రాయల ఆశలు నెరవేరలేదు. దీంతో నిరాశ చెందిన ఆయన పుంగనూరుకు వెళుతుండగా మార్గంమధ్యలో ఓ బ్రాహ్మణుడు ఎదురుపడి జమీందారుని నిరాశ గుర్తించి వెనుదిరిగి చూడమన్నారు. ఆయన చూసేసరికి ధ్వజస్తంభం నిలబడుంది. మరలా బ్రాహ్మణున్ని చూసేసరికి మాయమ్యాడు. దేవుడు ఎదురుపడ్డాడని అక్కడ ఓ మండపాన్ని నిర్మించి కోనేరును ఏర్పాటు చేశారు. ప్రస్తుతం ఆప్రాంతాన్ని దొరబావిగా పిలుస్తున్నారు. ఆలయ నిర్మాణం పూర్తయ్యాక వందలాది ఎకరాలను జీర్ణోద్ధరణకు విరాళంగా అందించారు. ఎవరికైనా అనారోగ్యంతోపాటు తీరని కోర్కెలుంటే ఆలయంలో 42రోజులపాటు అఖండ దీపారాధన పూజలు జరిపితే పరమశివుడు వారి బాధలను తొలగిస్తాడని భక్తుల నమ్మకం. ప్రముఖ గాయకుడు స్వర్గీయ ఘంటసాల వెంకటేశ్వరరావుకు జబ్బు చేసినప్పుడు మృత్యుంజయున్ని దర్శించుకొని వెళ్ళి వందకు పైగా పాటలు పాడారు. అంతే కాకుండా పలువురు న్యాయమూర్తులు, సినీ, రాజకీయ ప్రముఖులు, ఐఎస్, ఐపిఎస్ అధికారులు స్వామి వారి మహిమలను తెలుసుకొని దర్శించుకొని వెళుతున్నారు.

శివసన్నిదిలో ప్రజాప్రతినిధులు, మండల అధికారులు బిజి

నిమ్మనపల్లె, ఫిబ్రవరి 14 ప్రభాతవార్త :

చిత్తూరు ఉమ్మడి జిల్లాలో మారుమూల మండలమైన నిమ్మనపల్లెలోని తవళం అటవీ ప్రాంతంలో కలువుదీరిన నేలమల్లేశ్వర స్వామి దేవాలయంలో అధికారులతో సమావేశం నిర్వహించి గత నాలుగు రోజులుగా శివుని సన్నిదిలో ప్రజాప్రతినిధులు, అధికారులు నిమగ్నమై చురుకుగా పనులు చేపట్టారు. అధిక సంఖ్యలో భక్తాదులు విచ్చేయు వారికి నిమ్మనపల్లె నుంచి రోడ్డుకు ఇరువైపులా పిచ్చిమొక్కలను జేసిబితో తొలగించడం, తాగునీటిసౌకర్యం, గుడికి విద్యుత్ దీపాలు అమర్చడం, నూతనంగా మొట్టమొదటిసారిగా బ్రహ్మరథం ప్రవేశపెట్టడంతో దేవాలయం చుట్టూ తేరు తిరగడానికి ఏర్పాట్లు దాదాపు లక్షమందికి బోజన ఏర్పాట్లు చేయడంతో పాటు నిమ్మనపల్లె, మదనపల్లె నుంచి ఆర్టీసి బస్సులు నడిచేందుకు కృషి చేయడం, తదితర పనులలో ప్రజాప్రతినిధులతో పాటు మండలస్తాయి అధికారులు తీవ్రంగా శ్రమిస్తున్నారు. దేవాదాయశాఖ ఈఓ మంజుల తమ సిబ్బందితో రాత్రింబవళ్ళు తేడా లేకుండా తీవ్ర చలి, మంచు లెక్కచేయకుండా తమ సిబ్బందితోకృషి చేస్తుండగా అదే విధంగా తహశీల్దార్ తపస్వని, ఎంపిడిఓ పక్రుద్దిన్‌సాహెబ్,ఎస్ఐరామక్రిష్ణ, విద్యుత్ఏఈ నాగరాజు, ఆర్‌డబ్ల్యుఎస్ ఏఈ మిథున్ చక్రవర్తి, ఏఓ రమేష్, ఏపిఓ రమేష్, ఎపిఎం మురళి, సిఈఓ హరినాథ్‌రెడ్డి, ఎంఈఓలు పద్మావతమ్మ, నారాయణ విస్తృతంగా కృషి చేయచుండగా ప్రజాప్రతినిదులైన స్వర్గీయ మాజీ ఎంపిపి రామక్రిష్ణ తనయుడు కాబోయే చైర్మెన్ మేసా రెడ్డిమోహన్, సర్పంచ్ రెడ్డప్ప, మండల పార్టీ అధ్యక్షులు రాజన్న, అన్నదాన దర్మకర్త సిఎం రెడ్డప్పరెడ్డిల కృషి మరువరానిది.

తాగునీటిసౌకర్యం పరిశీలిస్తున్న అధికారులు

గుండ్లపల్లి సదాశివుడు ఊరేగింపు

తంబళ్లపల్లె ఫిబ్రవరి 14 ప్రభాతవార్త :

మండల కేంద్రంలో గుండ్లపల్లి ఏటిగడ్డ సదాశివుని ఊరేగింపు కార్యక్రమం వైభవంగా జరిగింది. ప్రతి ఏటా గుండ్లపల్లి సదాశివుని ఆలయంలో స్వామివారికి నెల రోజులుగా శివమాల భక్తులు పూజా కార్యక్రమాలతో పాటు ప్రతిరోజు భజనలు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. శనివారం మహాశివరాత్రి పర్వదిన సందర్భంగా స్వామివారిని చాందిని బండి లో అలంకరించి గ్రామంలో ఊరేగింపులో సర్పంచ్ మోలాలి తోబాటు హరినాథరెడ్డి ఆధ్వర్యంలో పంచాయతీలోని అన్ని గ్రామాలలో ఊరేగింపు లో చెక్క భజనలు, మహిళల కోలాటాలు, బాణసంచా, పలు సాంస్కృతిక కార్యక్రమాలతో జనాలను కట్టిపడేశాయి. ఈ కార్యక్రమంలో పంచాయతీలోని గ్రామస్తులు, మహిళలు, యువత పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

వెలుగుస్కూల్‌లో ముందస్తు శివరాత్రి వేడుకలు

పూజలు నిర్వహిస్తున్న దృశ్యం

మదనపల్లె, ఫిబ్రవరి 14 ప్రభాతవార్త :

పట్టణ సమీపంలోని అమ్మచెరువు మిట్ట నందు గల వెలుగు సంస్థలో శనివారం ముందుస్తు శివరాత్రి మహోత్సవాన్ని వైభవంగా నిర్వహించారు. వెలుగు స్కూల్ సెక్రటరీ ఉదయ్‌మోహన్‌రెడ్డి, కన్వీనర్ భాగ్యలక్ష్మిల ఆధ్వర్యంలో శివరాత్రి సంబరాలు జరిపారు. శివలింగాన్ని ఎంతో భక్తిశ్రద్ధలతో ప్రతిష్టించి ఘనంగా పూజలు నిర్వహించారు. దేవునికి నైవేద్యం అర్పించి పిల్లలకు, చిన్నారులకు ప్రసాదాన్ని అందజేశారు. చిన్నారులు, వృద్ధులు పూజల్లో పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించారు. కులమతాలకు అతీతంగా వెలుగుసంస్థలో శివరాత్రి వేడుకలు జరిపారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ లీనాకుమారి, వార్డెన్ స్వీటి, సోషల్‌వర్కర్ గీత, సిబ్బంది పాల్గొన్నారు.

ప్రారంభమైన శివరాత్రి మహోత్సవాలు..

బ్రహ్మంగారిమఠం ఫిబ్రవరి 14 ప్రభాతవార్త:

జగద్గురు శ్రీమద్విరాట్ పోతులూరు వీరబ్రహ్మేంద్రస్వామి వారి మఠంలో మఠాధిపతులు శ్రీ వీరధర్మజ వెంకటాద్రి స్వాముల వారి ఆధ్వర్యంలో మహాశివరాత్రి మహోత్సవాలు ఘనంగా ప్రారంభమైనట్లు మేనేజర్ ఈశ్వరయ్య ఆచారి తెలిపారు. శనివారం వీరబ్రహ్మ సుప్రభాతం నామ సంకీర్తన ఉపనిషత్తు పారాయణం మధ్యాహ్నం మఠాధిపతుల మూలపురుషులు శ్రీ పెద్ద గోవింద స్వాముల వారి ప్రథమ పుత్రుడు శ్రీ గోవింద స్వామి వారి ధర్మపత్ని వీర పాపమాంబ వారి ఆరాధన ద్వారపూజ ముఠాధిపతులు శ్రీ వీరధర్మజ వెంకటాద్రి స్వాముల వారు నిర్వహించారు. సాయంత్రం హరికథా కాలక్షేపం కలిసిత్సవం వచ్చిన భక్తులకు అన్నదానం ప్రత్యేక వసతులు నిర్వహించారు. నేడు ఆదివారం శ్రీ గోవిందమాంబ సమేత వీరబ్రహ్మేంద్ర స్వాముల వారి వార్షిక కళ్యాణ మహోత్సవము జరుగును ఈ కార్యక్రమానికి భక్తులందరూ పాల్గొని స్వామి కృపకు పాత్రులు కాగలరని కోరారు.

ముగిసిన ఎంఎస్ఎంఈ వెండర్ డెవలప్‌మెంట్ ప్రోగ్రాం

మదనపల్లె క్రైమ్, ఫిబ్రవరి 14 ప్రభాతవార్త.

మదనపల్లె శ్రీ జ్ఞానాంబిక డిగ్రీ కళాశాలలో జరుగుతున్న ఆంధ్రప్రదేశ్ ఎంఎస్ఎంఈ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో, కేంద్ర ప్రభుత్వ ఎంఎస్ఎంఈ ఆర్ఏఎంపి పథకం కింద సెంట్రల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టూల్ డిజైన్ నిర్వహిస్తున్న రెండు రోజుల వెండర్ డెవలప్‌మెంట్ ప్రోగ్రాం శనివారం ముగిసింది. ముగింపు కార్యక్రమంలో పాల్గొన్న జ్ఞానాంబిక కళాశాల కరస్పాండెంట్ డాక్టర్ గురు ప్రసాద్ మాట్లాడుతూ ఎం ఎస్ ఎం ఈ లు భారత ఆర్థిక వ్యవస్థకు వెన్నుముఖ అని అభివర్ణించారు. వృద్ధి కోసం ఆధునిక సాంకేతికత, డిజిటల్ ప్లాట్ఫారం స్వీకరించాలని వ్యవస్థాపకులను కోరారు. ఫ్లిప్ కార్ట్, అమెజాన్ ప్రతినిధులు ఈ కామర్స్ ప్లాట్ఫారంలో ఉత్పత్తులను దావీదు చేయడం, జాతీయ, ప్రపంచ మార్కెట్లో లోకి విస్తరించడం పై మార్గ నిర్దేశం చేశారు. కార్యక్రమంలో సీనియర్ కన్సల్టెంట్ ఎస్. శ్రీధర్, శాంత కుమార్, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

నేడు మహా శివరాత్రి ఉత్సవాలు

దువ్వూరు, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త:

మండల కేంద్రమైన దువ్వూరు లోనూ, పుల్లారెడ్డిపేట లోనూ, దువ్వూరు ప్రొద్దుటూరు రోడ్డులో వెలసి ఉన్న దేవాలయం లోనూ మహా శివరాత్రి వేడుకలను వైభవంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు పూర్తి చేశారు. మహా శివరాత్రి సందర్భంగా పుల్లారెడ్డి పేటలోని శ్రీ త్రిపురటిక ఆలయంలో వెలసి ఉన్న శ్రీ అన్నపూర్ణేశ్వరి దేవి సమేత విఘ్నేశ్వర స్వామికి అభిషేకాలు, హోమాలు, గణపతి పూజ, అర్చనలు, మహా మంగళహారతి, కుంకుమార్చన తదితర పూజా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అలాగే భక్తులకు ప్రసాద వితరణ కార్యక్రమం ఉంటుందన్నారు. దువ్వూరుకు సమీపంలోని పాత దువ్వూరులో వెలసి ఉన్న శ్రీ భీమ లింగేశ్వర ఆలయంలోనూ, దువ్వూరు, ప్రొద్దుటూరు రహదారిలో ఉన్న ఈశ్వర దేవాలయం నందు అలాగే నీలాపురం సమీపంలో ఉన్న శివాలయంలోనూ పూజా కార్యక్రమాలు నిర్వహించేందుకు నిర్వాహకులు ఏర్పాటు చేశారు. ఈ ఉత్సవాలలో భక్తులందరూ పాల్గొనాలని కోరారు.

స్వామి అమ్మవార్లకు పట్టు వస్త్రాలు

రాయచోటి ఫిబ్రవరి 14 ప్రభాతవార్త

అన్నమయ్య జిల్లా రాయచోటి పట్టణంలోని మాండవ్య నది ఒడ్డున వెలసిన శ్రీ భద్రకాళి సమేత వీరభద్ర స్వామి వార్ల కళ్యాణోత్సవానికి రాష్ట్ర రవాణా యువజన క్రీడా శాఖ మంత్రి మడిపల్లి రాంప్రసాద్ రెడ్డి సోదరుడు డాక్టర్ లక్ష్మీప్రసాద్‌రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరైన సందర్భంలో ఆలయ అర్చకులు,ఆలయ పర్యవేక్షణ అధికారి డివి రమణారెడ్డి, ఆలయ చైర్మన్ మనోజ్‌కుమార్, కార్యవర్గ సభ్యులు మంత్రి సోదరుడు లక్ష్మీ ప్రసాద్ రెడ్డినినందీశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి మేళా తాళాలతో ఊరేగింపుగా స్వామి అమ్మవార్లకు పట్టువస్త్రాలు సమర్పించి కళ్యాణ మహోత్సవ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు.స్వామి,అమ్మ వార్ల కళ్యాణమహోత్సవ కార్యక్రమాన్ని తిలకించేందుకు పెద్ద సంఖ్యలో భక్తులు హాజరైనారు.. పట్టణంలో అత్యంత ప్రసిద్ధిగాంచిన శ్రీ భద్ర కాళి సమేత శ్రీ వీరభద్ర స్వామి బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా జరుగుతున్నాయి.వేద పండితుల మంత్రోచ్చనాలతొ,ప్రత్యేక పూల పుష్పాలంకరణతో స్వామి వారి కళ్యాణం కన్నుల పండుగగా జరిగింది.ఈ కార్యక్రమంలో కన్నడ భక్తులతో పాటు తెలుగు రాష్ట్రాల భక్తులు హాజరయ్యారు.కళ్యాణం అనంతరం భక్తులకు ఉచిత అన్నదానం సౌకర్యాన్ని ఆలయ అధికారులు కల్పించారు.ఈ సందర్భంగా డాక్టర్ మండిపల్లి లక్ష్మీప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ శ్రీ భద్ర కాళి సమేత శ్రీ వీరభద్ర స్వామి ప్రతీ ఏటా కూడా 11 రోజులు పాటు అత్యంత వైభవంగా జరుగుతాయన్నారు.స్వామి అమ్మవార్లకు పట్టువస్త్రాలు సమర్పించి కళ్యాణం మహోత్సవం కార్యక్రమంలో పాల్గొనడం నా అదృష్టం అన్నారు. స్వామి వారి ఆశీస్సులతో అన్నమయ్య జిల్లా ప్రజలు,కర్షకులు సుఖసంతోషాలతో వర్ధిల్లాలని వారు ఆకాక్షించారు. రాయచోటి రూరల్ మండలం అధ్యక్షుడు గండికోట సుధాకర్, టీడీపీ నాయకులు, కార్యకర్తలు,మండిపల్లి అభిమానులు. పాల్గొన్నారు.

ఆరోగ్య పరీక్షలతో అమ్మ క్షేమం : వైద్యాధికారి

సూచనలు ఇస్తున్న డాక్టర్ చంద్రశేఖర్ నాయక్

పీలేరు ఫిబ్రవరి 14 ప్రభాతవార్త:

ప్రతి గర్భిణీ నిర్దేశిత సమయానికి క్రమం తప్పక ఆరోగ్య పరీక్షలు చేసుకుంటూ క్షేమంగా ఉండాలని తలుపుల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి చంద్రశేఖర్ నాయక్ తెలిపారు. ఫ్యామిలీ ఫిజీషియన్ కార్యక్రమంలో భాగంగా శనివారం కావాలిపల్లి పాఠశాల ప్రాంగణంలో గర్భవతులకు మధ్య పరీక్షలు నిర్వహించారు. గర్భిణీ కాలంలో స్త్రీలకు అందించే ఆరోగ్య సేవలు, వారు తీసుకునే మేలైన పౌష్టికాహారం ఫలితంగా పుట్టబోయే శిశువు శారీరక, మానసిక అభివృద్ధికి తోడ్పడటమే కాకుండా విద్యాభ్యాస సామర్థం బిడ్డ జీవితకాలం దాకా దాని ప్రభావం ఉంటుందని అన్నారు. గర్భిణీలకు వైద్యనిపుణులచే మెరుగైన సూచనలు, సలహాలు, చికిత్సల ఫలితంగా తల్లి బిడ్డ సంక్షేమం సిద్ధిస్తుందని వివరించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ హెచ్ఇఓ కొండయ్య, శ్రీనివాసులు, ఏ.యన్.యం అరుణ, నూర్జహాన్, సిహెచ్ఓ సౌజన్య, ఆశా కార్యకర్తలు, గర్భిణీలు పాల్గొన్నారు.

వైభవంగా శ్రీ అశ్వర్థ నారాయణ స్వామి పూజ

యర్రగుంట్ల ఫిబ్రవరి 14 ప్రభాతవార్త :

మండల పరిధిలోని డాక్టర్ ఎం వి ఆర్ రాయలసీమధర్మల్ పవర్ ప్రాజెక్ట్ పొంటేన్ సమీపంలో ఉన్న శ్రీ అశ్వర్థ నారాయణ స్వామి సన్నిధానంలో మాగమాసం పురస్కరించుకొని శ్రీ అశ్వర్థ నారాయణ స్వామి పూజ శనివారం నిర్వహించారు ఉదయము రాగి చెట్టు వేప చెట్టు లకు పూజలు నిర్వహించే కళ్యాణ మహోత్సవం నిర్వహించారు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని వివిధ అభిషేకాల పూజలు చేశారు. పూజకు వచ్చిన భక్తులందరికీ అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ మహోత్తర కార్యక్రమాన్ని ఆర్టీపీపిలో పని చేస్తున్న ఓ ఉద్యోగి దాతల సహకారంతో ప్రతి ఏడాది పూజా కార్యక్రమాలు నిర్వహిస్తూ ఉన్నారు.

రాష్ట్రస్థాయి పోటీల్లో విద్యార్థుల ప్రతిభ

నందలూరు, ఫిబ్రవరి 14 ప్రభాతవార్త:

విజయవాడలో శనివారం నిర్వహించిన రాష్ట్రస్థాయి అబాకస్, వేదిక్ మాథ్స్ పోటీల్లో నందలూరుకు చెందిన విస్డం స్కూల్ విద్యార్థులు విశేష ప్రతిభ కనబరిచారు. సుమారు 950 మంది విద్యార్థులు పాల్గొన్న ఈ పోటీల్లో జాశ్రీత, మణిశ్రీ అబాకస్ విభాగంలో రాష్ట్రస్థాయి ద్వితీయ స్థానం సాధించగా, పి. శాంత్ విజిలైజేషన్ విభాగంలో తృతీయ స్థానం కైవసం చేసుకున్నారు. విద్యార్థుల ప్రతిభకు ఉపాధ్యాయుల శిక్షణ, మార్గదర్శకత్వమే కారణమని పాఠశాల కరస్పాండెంట్ వలిమి రాధ తెలిపారు. కార్యక్రమంలో మ్యాథ్స్ టీచర్ అనురాధ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థి దశ నుంచి దేశభక్తి పెంపొందించుకోవాలి

మైదుకూరు, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త:

మైదుకూరు జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల నందు అమ్మ సేవా సమితి ఆధ్వర్యంలో బ్లాక్ డే (2019 ఫిబ్రవరి 14 పుల్వామా దాడి లో) సందర్భంగా వీరమరణం పొందిన 40మంది సైనికుల చిత్రపటానికి పూలమాల సమర్పించి ఘన నివాళి అర్పించడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన మాజీ సైనికులు శేషారెడ్డి మరియు సిద్దయ్య లు మాట్లాడుతూ విద్యార్థి దశ నుంచి ప్రతి ఒక్కరు దేశభక్తి కలిగి ఉండాలని అలాగే ప్రతి అవకాశాన్ని సద్వినియోగపరుచుకొని ఉన్నత చదువులు చదివి సైన్యంలో చేరి దేశానికి సేవ చేయాలని పిలుపునివ్వడం జరిగింది.అంతేకాకుండా కడుపు నింపడానికి పంట పండించే రైతుని సరిహద్దు ప్రాంతాల్లో కంటికి నిద్ర లేకుండా పహారా కాస్తున్న సైనికులను ప్రతి ఒక్కరు గౌరవించాలని ఈ సందర్భంగా మాజీ సైనికులకు శాలువాతో ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ఇలియాస్ అహమ్మద్, ఇన్చార్జ్ ప్రధానోపాధ్యాయులు రాముడు, ఉపాధ్యాయులు గోశెట్టి రామ మోహన్, ఆవుల శ్రీనివాసులు, తవ్వా ఓబులరెడ్డి ఫిజికల్ డైరెక్టర్ రామ్‌నాయక్, భూకే నాయక్ మహిళా ఉపాధ్యాయులు మరియు పాఠశాల సిబ్బంది అమ్మ సేవా సమితి అధ్యక్షులు వాగ్దాదం శివశంకర్ సుశీలమ్మ చారిటబుల్ ట్రస్ట్ నిర్వాహకులు ఇమ్మడిశెట్టి సతీష్‌బాబు పాల్గొన్నారు.

ఎస్.సి., ఎస్.టి. అట్రాసిటీ క్రింద తప్పుడు కేసును దాఖలు చేసిన ఉత్తర ప్రదేశ్ న్యాయవాదికి 10, 12 సంవత్సరములు జైలు శిక్ష, జరిమానా మరియు లైసెన్సు రద్దుకై సిఫార్సు

(అలహాబాద్ అట్ లక్నో స్పెషల్ కోర్టు తీర్పు)

బద్వేలు లీగల్, ఫిబ్రవరి 14 ప్రభాతవార్త:

లక్నో న్యాయవాది లఖన్ సింగ్ ఓ భూవివాదంపై దీర్ఘకాల ప్రత్యర్థిని వేధించడానికి పదే పదే తప్పుడు ఎఫ్.ఐ.ఆర్.లు దాఖలు చేశాడని వాటిలో ఎస్.సి., ఎస్.టి. చట్టము క్రింద కూడా ఒక ఎఫ్.ఐ.ఆర్. ఉందని దర్యాప్తులో తేలడంతో ఆ న్యాయవాదికి ఆయా వ్యక్తులపై తప్పుడు కేసులు నమోదు చేసినందుకు 10 1/2 సంవత్సరములు జైలు శిక్ష, రెండు లక్షలు ఏభై వేలు రూపాయలు జరిమానా విధించడంతో పాటు న్యాయవాదిగా ప్రాక్టీసు చేయడానికై వున్న అతని లైసెన్సును కూడా రద్దు చేయాలని బార్ కౌన్సిల్‌కు కోర్టు సిఫార్సు చేసింది. 11 ఏళ్ళ నాటి కేసులో తప్పుడు ఎఫ్.ఐ.ఆర్. దాఖలు చేయడం ద్వారా న్యాయవాది లఖన్ సింగ్ తన ప్రత్యర్థులను జైలుకు పంపడానికి కుట్ర పన్నారని న్యాయ ప్రకియను దుర్వినియోగం చేశారని ఎస్.సి.,ఎస్.టి. ప్రత్యేక న్యాయస్థాన ప్రత్యేక న్యాయమూర్తి తేల్చి చెబుతూ సదరు న్యాయవాది తన ప్రత్యర్థులను తప్పుడు కేసులలో ఇరికించడానికే ప్రయత్నించాడని కోర్టు తేల్చి చెప్పింది. వివరాల్లోకి వెళితే ఈ కేసు 2014 ఫిబ్రవరి నాటిదై న్యాయవాది సునీల్ దూబే మరియు అతని సహచరులపై ఎఫ్.ఐ.ఆర్. దాఖలు చేస్తూ వారు తనను హత్య చేయడానికి ప్రయత్నించారని మరియు కులతత్వ దూషణాదులు ఉపయోగించారని ఆరోపిస్తూ షెడ్యూలు కులాలు మరియు తెగల అత్యాచారాల నివారణ చట్టము క్రింద ఈ కేసు నమోదు చేయబడింది. ఆయితే డిప్యూటీ సూపరింటిండెంటు ఆఫ్ పోలీసు నిర్వహించిన దర్యాప్తులోనూ, లఖన్ సింగ్ వాదనలలో వ్యత్యాసాలున్నాయని తేలడమే కాక మొబైల్ ఫోన్ లొకేషన్ డేటా మరియు ప్రత్యక్ష సాక్షుల సాక్ష్యాల మేరకు ఆరోపించిన నేరం జరిగిన ప్రదేశంలో దూబే లేడని తేలింది. తదుపరి విచారణలో ఎఫ్.ఐ.ఆర్. రోజున న్యాయవాది కారు మినీ లోడర్ ట్రక్కును స్వల్పంగా ఢీకొట్టిందని తేలింది. ఈ సంఘటనను నివేదించడానికి బదులుగా సదరు న్యాయవాది కోర్టు వెలుపల సమస్యను పరిష్కరించుకోవడానికి ట్రక్కు డ్రైవరు నుండి కొంత పైకము తీసుకున్నాడని ఆరోపిస్తూ హాస్యాస్పదంగా లఖన్ సింగ్ తన చిరకాల ప్రత్యర్థి దూబే పై తప్పుడు ఎఫ్.ఐ.ఆర్. నమోదు చేయడానికి ఈ సంఘటననే ఆధారంగా చేసుకుని తప్పుడు ఫిర్యాదు చేసి అమాయకుడిని ఇరికించడానికి ప్రయత్నించినందుకు సింగ్‌పై చర్యలు తీసుకోవాలని దర్యాప్తు అధికారి సిఫార్సు చేశారు. 1990 మరియు 2009 మధ్య కాలములో హత్యా యత్నము, మోసము మరియు ఫోర్జరీ అభియోగాలతో కూడిన 7 ఎఫ్.ఐ.ఆర్.లు నమోదు కాగా 6 కేసుల్లో ఆధారాలు లేకపోవడంతో పోలీసులు నివేదికలను దాఖలు చేసింది. ఇందులో వీరిరువురి మధ్యగల భూ వివాదాన్నికూడా ఈ పోలీసు నివేదిక హైలెట్ చేసింది. లఖన్ సింగ్ ఒక న్యాయవాదిగా వుంటూ దళిత అట్రాసిటీ చట్టము క్రింద తీవ్రమైన అభియోగాలు మోపడం ద్వారా ప్రత్యర్థులను వేధించడానికి చట్టాన్ని మరియు న్యాయవిధానాలను దుర్వినియోగం చేసినట్లు కోర్టు పేర్కొంటూ న్యాయవాది ఎఫ్.ఐ.ఆర్. ఆధారంగా పోలీసులు ఛార్జ్‌షీటు దాఖలు చేసివుంటే ఓ అమాయక వ్యక్తి మరియు అతని సహచరులు పదేళ్ళు జైలు శిక్ష అనుభవించే అవకాశం వుందని కోర్టు నొక్కి వక్కాణిస్తూ న్యాయవాదిగా లఖన్ సింగ్ ప్రాక్టీసు చేయడానికి లైసెన్సు రద్దు చేయడానికి సంబంధించి తీర్పు ప్రతులను ఉత్తరప్రదేశ్ బార్ కౌన్సిల్‌కు పంపాలని తప్పుడు ఎస్.సి.,ఎస్.టి. అట్రాసిటీ కేసును దాఖలు చేయడం ద్వారా అతను మోసపూరితంగా పొందిన ఏదైనా ప్రభుత్వ ఉపశమనాన్ని వాపసు తీసుకునేందుకు లక్నో జిల్లా మేజిస్ట్రేటు మరియు పోలీసు కమీషనరుకు తీర్పు కాపీలను పంపాలని కూడా కోర్టు ఆదేశించింది. ఇంతలో సింగ్ నిరసన పిటీషన్‌ను దాఖలు చేశారు. తదుపరి దర్యాప్తు కోసం కోర్టు ఆదేశించిన తరువాత పోలీసు పరిశోధనల్లో సింగ్ కేసు తప్పుడుదని పునరుద్ఘాటిస్తూ సదరు న్యాయవాదికి శిక్ష విధించాలని సిఫార్సు చేయగా 11 విచారణలతో సహా 21 నెలల సుదీర్ఘ విచారణల్లో సదరు న్యాయవాది లఖన్ సింగ్ తన స్వీయ రక్షణకై ఎటువంటి గణనీయమైన ఆధారాలను అందించకపోవడంతో న్యాయస్థానం 10 1/2 సంవత్సరముల జైలు శిక్షను ఖరారు చేస్తూ జరిమానాను విధిస్తూ లాయరుగా ప్రాక్టీసు చేయు లైసెన్స్‌ను రద్దు చేయాలని కోర్టు ఆదేశిస్తూ తీర్పును వెలువరించింది. (లఖన్ సింగ్ ఎదిరి దూబే, అలహాబాద్ అట్ లక్నో స్పెషల్ కోర్టు, ఉత్తరప్రదేశ్)

ఘనంగా గౌతమి ఇంజనీరింగ్ మహిళా కళాశాల వార్షికోత్సవ వేడుకలు

ప్రొద్దుటూరు అర్బన్ ఫిబ్రవరి 14, ప్రభాతవార్త

విద్యా ప్రస్థానంలో ఒక మైలురాయిగా నిలిచే కళాశాల వార్షికోత్సవ వేడుకలు శనివారం సాయంత్రం గౌతమి ఇంజనీరింగ్ మహిళా కళాశాలలో అత్యంత వైభవంగా సాహిత్య సౌరభాలతో నుండి రెండు రోజులపాటు నిర్వహించామని, విద్యార్థుల ప్రతిభ ఉపాధ్యాయుల మార్గదర్శకత్వం నిర్వాహకుల కృషి కలసి వేడుకలు ఘనంగా నిర్వహించినట్లు కళాశాల కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎం రామసుబ్బమ్మ తెలిపారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ప్రముఖ సినీ హాస్యనటుడు డాక్టర్ మహమ్మద్ అలీ హాజరై విద్యార్థినులకు సందేశాత్మక ప్రేరణోత్ముక సందేశాలను అందించినట్లు ప్రిన్సిపాల్ తెలిపారు. విద్యతోపాటు విలువలు ఆత్మవిశ్వాసం కృషి పట్టుదలతో ముందుకు సాగాలని డాక్టర్ అలీ సూచించారు. అలాగే తన చమత్కార ప్రసంగంలో నవ్వులు కేరింతలు పూయించారని తెలిపారు. ప్రత్యేక అతిథులుగా డాక్టర్ మస్తానమ్మ ప్రముఖ గాయని లిప్సిక యాంకర్ ఆర్జే కాజల్ ప్రముఖ నృత్యదర్శకుడు పండు తేజస్విని సినీ కళాకారులు పవన్ మరియు పులి రాజేందర్ హాజరైనట్లు తెలిపారు. ఈ సమావేశంలో ప్రిన్సిపల్ డాక్టర్ ఎం రామసుబ్బమ్మ కళాశాల వార్షిక నివ